# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 07 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 209 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రాజ్యసభలో నోట్ల కలకలం

### 222 సీటు వద్ద రూ. 500 కట్టలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడించారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ

మిగతా1 2లో..

## ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

### దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..

న్యూఢిల్లీ, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది.

మిగతా 2లో..

## 51 గ్రామాల విలీనానికి లైన్‌క్లియర్

**ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్**

**పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్**

**పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట,

మిగతా 2లో..




## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

**తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట**

**పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం**

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా

మిగతా 2లో..

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

### తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ

### పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన

### సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం

### పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీలు, పదోన్నతులు

- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ఐ
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- **ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు



## సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

**కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం**

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని

మిగతా 12లో..



## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

**చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి**

**మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం**

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల

మిగతా 12లో..

## వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు

- అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్
- అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తే.. నిర్బంధామా.?
- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని

మిగతా 12లో..

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్

- 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- **ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్**

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని

మిగతా 12లో..




## శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ - సేవా జ్యోతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి మాసోత్సవాలు

బెల్లంపల్లి, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల అనగా డిసెంబర్ 12 వ తేదీ నుండి జనవరి 12 వ తేదీ వరకు జరిగే శ్రీ



స్వామి వివేకానంద జయంతి మాసోత్సవాలు గ్రామగ్రామాన జరుపుటకు నిర్ణయాలు తీసుకున్నామని శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ – సేవా జ్యోతి శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగర–సేవాజ్యోతి దంపతులు పేర్కొన్నారు, గ్రామ గ్రామాన ఈ నెల రోజులు స్వామి వివేకానంద జయంతి వేడుకలు జరుప తల పెట్టిన సేవా జ్యోతి శరణాలయం వారికి యువతీయువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని హైందవ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలనీ యువతకు పిలుపునిచ్చారు,భారత జాతికి నా హితవు పుస్తకావిష్కరణ చేసారు,ఈ కార్యక్రమంలో వివేకా స్ఫూర్తి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

## డా" బిఆర్ అంబెడ్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శం

దండేపల్లి, ప్రజాజ్యోతి: డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శమని అల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘము జిల్లా కన్వినర్ కొల్లూరి రవికుమార్



అన్నాడు. శుక్రవారం దండేపల్లి మండలం కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహనికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబెడ్కర్ మరణించి 68 సంవత్సరాలు గడిచిన అయన ఆత్మ భారత రాజ్యాంగం బ్రతికే ఉంటుందని ప్రపంచంలో అత్యుత్తమ చదువులు చదివి ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ అగ్ర వర్ణ పేదలకు రిజర్వేషన్లు అమలు పరిచి పేదలకు స్వేచ్చా సమానత్వం తో పాటు కుల రహిత సమాజం కోసం పోరాడిన తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు .ఈకార్యక్రమంలో అట్రాసిటీ మనిటరింగ్ కమిటీ సభ్యులు బచ్చల అంజన్న, సంఘ మార్గ నిర్దేశకులు బొమ్మేనా మహేష్, అక్కలసురేష్, మల్యాల శ్రీనివాస్, జిల్లపెల్లివెంకటేష్, తగరపు సత్తిష్,ఆరెపల్లిరమేష్, మంతెననవీన్,ఆవుల శ్రీనివాస్,ఉపారపుదినేష్, అవునూరి సుదర్శన్ కొల్లూరి. సతీష్ సంఘ సభ్యులు పాల్గొన్నరు.

## సామాజిక రాజకీయ దార్శనికుడు అంబేద్కర్

ముధోల్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మహపరినిర్వహణ దివస్ ను



బైంసా మండలంలోని దేగాం గ్రామంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా నలంద ఫౌండేషన్ చైర్మన్ వాగ్మరే కపిల్ పాల్గోని అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూవజ సంఘం సభ్యులు పూలమాలలు వేసి కొవ్వవత్తులు వెలిగించి నివాళులర్పించారు.అంబేద్కర్ సామాజిక ,రాజకీయ దార్శనికుడు అని ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి

ముధోల్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి .ఆర్ .అంబేద్కర్ 68 వ వర్ధంతి ని శుక్రవారం బైంసా మాండలంలోని వాలేగం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు





లర్పించారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాంచందర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ పాఠశాల లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు.విద్యార్తిని విద్యార్థులకు,నోట్ బుక్కులు, పెన్నులు, పండ్లు, విద్యార్థులకు అందజేశారు. డాక్టర్ బి,ఆర్.అంబేద్కర్ అందరికీ సమాన ,విద్య, ఉపాధి రక్షణ, కుల మత ప్రదికన రిజర్వేషన్లు, అమలుచేశారు,సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు,సాముహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించింది అనికొనియడారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,సోనియా, కవిత, నాయకులు కే. సాయినాథ్,హెచ్.ఎల్లన్న,విమల బాయి, సాగర్ బాయి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ కు ఘన నివాళి

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి)
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సహచర అధ్యాపకులు మరియు సూపరిండెంట్ సీనియర్



అసిస్టెంట్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఐడియాలజీ అనుసరణీయం ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, స్వతంత్ర భారతావనికి రాజ్యాంగాన్ని రచించిపెట్టిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని అన్నారు. బ్రిటిష్ వారు మనల్ని పట్టిపీడిస్తున్న కాలంలోనే ఎన్నో బానిస సంకెళ్లను తెంచుకొని మరీ, ఎన్నెన్నో దేశాలు తిరిగి, ఆయా రాజ్యాంగాలను పరిశీలించి, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా నేడు అన్ని వర్గాల ప్రజలు సమన్యాయం పొందుతున్నారని తెలిపారు. సర్వ మానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచ దేశాల సైతం నేడు అంబేద్కర్ ఐడియాలజిని ఆదర్శంగా తీసుకుంటున్నాయని, అనుసరిస్తూ ముందుకు సాగుతున్నాయని వివరించారు. అలాంటి మహనీయుని బాటలో మనమంతా నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఆఫీస్ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా సాయి భోజన్

### బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి)
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం బెల్లంపల్లి పట్టణంలోని





పలుచోట్ల బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తమ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సాయి భోజన్ పంచినందుకు ఆనందంగా ఉందని అన్నారు. భావి భారత అభివృద్ధికి అంబేద్కర్ వేసిన బాటలు నేటికీ భారతావానికి అద్భుతమైన ఫలాలను అందిస్తున్నాయని కొనియాడారు. ఆయన బాటలో అందరూ నడవాలని ఆకాంక్షించారు.

అన్నదానం చేద్దాం

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం అని బాయజమా సాయి సేవ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి పిలుపునిచ్చారు.

సేవే లక్ష్యం సేవే మార్గంగా ట్రస్ట్ కొనసాగుతుందని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య త్ర విద్య త్రయాక్షర్ సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, సేవకులు తమ్మిడి అనిల్, పిడుగు శ్రీనివాస్, బుర్ర లక్ష్మణ్, కొమ్మెర సదానందం, మీర్జా అమిత్, అల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 297 వ సారి అన్నదాన కార్యక్రమం.

### పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి)
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 297 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు దాతల కోరిక మేరకు 297 వ సారి దాత బొద్దున దేవి ప్రియ మరియు బొద్దున జీవన్ సాయి సోదర సోదరీమణుల పుట్టినరోజు పురస్కరించుకుని యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని



అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత బొద్దున శ్రీనివాస్ మరియు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత 68 వర్ధంతి

సిర్పూర్ టి (ప్రజాజ్యోతి) డిసెంబర్ 7
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భ%శీ%గా శుక్రవారం సిర్పూర్ లోని అంబేద్కర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జండా ఆవిష్కరణ చేసి మౌనంపాటించి సిర్పూర్ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాహార్ సంఘం అధ్యక్షుడు నగరాడే రాజు మాట్లాడుతూ స్వాతంత్ర భారతావనికి రాజ్యాంగాన్ని రచించి పెట్టిన ఘనత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ కు దక్కుతుందని అన్నారు.



ఎందరినో బానిస బతుకుల సంకెళ్లను తెంచి విముక్తులను చేశారని రాజ్యాంగం ద్వారా నేడు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం కలుగుతుందని తెలిపారు. ఆలాంటి మహనీయుని బాటలో మనమంతా నడవటానికి కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టీ) మహార్ సంఘం మండల అధ్యక్షుడు నగరాడే రాజు సిర్పూర్ పట్టణ అధ్యక్షుడు %ు% దేవదాస్ గౌరవ అధ్యక్షులు దుర్గం శివరం. దుర్గం విక్రమ్ దుర్గం తిరుపతి దుర్గం వసంత్ రావు రాంటెంకే పత్రు శంభర్కర్ సంజయ్ దుర్గం తులసిరం జాడి గణేష్ తుకారాం కమరే సురేష్ కామారే సునీల్ దుర్గం ప్రశాంత్ దుర్గం సునీల్ తదితరులు పాలుగొన్నారు

## పాఠశాల పరిసరాలు.. భేష్

- -బడి శుభ్రం పాఠశాల పరిసరాలు పచ్చదనంగా
- -ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ బాగుంది
- పాఠశాల ప్రతిరోజు కార్యక్రమాలు భేష్
- -బోథ్ మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి

బోథ్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు బడుల పరిశుభ్రంగా ఉండటం చూసి ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. అలాగే తరగతి గది భోధనను పరిశీలించి సంతృప్తి



వ్యక్తపరిచారు. ముఖ్యంగా ప్రార్థన సమయంలో రోజువారీ కార్యక్రమాలు సూక్తులు, నేటి ప్రశ్న, ప్రత్యేకతలు గురించి చూసి ప్రశంసించారు. అంతేకాకుండా పాఠశాల దృక్పధం విద్యార్థి



విజయానికి సోఫానాలు సంబదిత సూచికలు ఏర్పాటు గురించి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులను వరసలో కూర్చోపెట్టి రాగిజావా పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణంలో ఉన్న చెట్లకు ఆకర్షనియమైన రంగులు చూసి అందరిని అబ్బురుపరిచేలా ఉందన్నారు.తదనంతరం మధ్యాహ్న భోజన పథక మరియు పాఠశాలకు సంబదించిన రికార్డులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల విద్యాశా ఖాధికారి కి పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ , ఉపాధ్యాయులు సవిత , స్వప్న , ప్రశాంత్ , సారిక తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ యూత్ విభాగంలో' రాళ్లబండి'దే విజయం

- అత్యధికంగా 9 వేలు పైచిలుకు ఓట్లతో గెలుపు
- మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా త్వరలోనే బాధ్యతలు
- అభినందనలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, ఎమ్మెల్యే పీఎస్ఆర్



బెల్లంపల్లి, డిసెంబర్ 06,(ప్రజాజ్యోతి)
ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా నుండి రాళ్ల బండి విజయ్ కుమార్ విజయ దుందుభి మోగించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన ఆయన అత్యధికంగా 9 వేల 355 పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీ సాధించారు. ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర రావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలు, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా విజయ్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలే ఈ పదవి రావడానికి దోహదం చేశాయని చెప్పవచ్చు.

సేవా కార్యక్రమాలే...!

కరోనా సమయంలో చాలా నిరుపేద కుటుంబాలకు ఆయన నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మాస్క్ లు, శానిటైజర్లు, హ్యాండ్ గ్లౌజ్ లు అందజేశారు. వీటితో పాటు బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు నిర్వహించారు. నిరుపేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి పుస్తె, మెట్టెలు అందించానని వివరించారు. అంతేకాకుండా చలికాలం దుప్పట్ల పంపిణీ.. ట్రైబల్ ఏరియాల్లో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు అందజేశానన్నారు. అనాధ పిల్లలకు, రోడ్లపై బిచ్చగాళ్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించానని విజయ్ కుమార్ తెలిపారు. కాగా 'రేవంతన్న యువ సావధాన్' అని కార్యక్రమం పేరిట యువకులను ఒక సేవ మార్గంలో నడిపించుటకు చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన చెప్పారు.

## విశ్వ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

నార్నూర్ డిసెంబర్ 06(ప్రజా జ్యోతి )
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన అపార జ్ఞానంతో విశ్వ మేధావిగా గుర్తింపు పొందారని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. బాబాసాహెబ్ మహా పరినిర్వాణ దినోత్సవం సందర్బంగా నార్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



దేశ ప్రజలకు రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించారాని అన్నారు. అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హేమలత బ్రిజు లాల్, %ూరాజూ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవరావు లోకండే,మడవి మాన్కు కేశవ్ లోకండే,మాజీ ఎంపిటిసి రుక్మాబాయి,దుర్గే కాంతారావు,చాలూర్కర్ ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, గంగాసింగ్, బిక్షపతి రాథోడ్, చంద్రశేఖర్, అర్క గోవింద్, సుల్తాన్ ఖాన్, విట్టల్ కర్మాన్కార్,శాంతారావు, అన్నా భావు సాటే అసోసియేషన్ అధ్యక్షులు కోర్రల మహేందర్, జాకీరల్లా ఖాన్, షేక్ హుస్సేన్,దుర్గే కేశవ్, విజయ్, బర్కుంబే రాజు, అనిల్ దుర్గే,వికాస్ టైలర్, భీమ్రావు సునీల్ నిర్మల బాయి,మీనా, చంద్రకళ, శాంతాబాయి అంబేద్కర్ అసోసియేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు డాక్టర్ అంబేద్కర్

బోథ్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):
బోథ్ మండలంలో శుక్రవారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల సంఘం నేతలు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు రాజ్యాంగ





నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే వర్ణ వ్యవస్థ పై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. భారత నవ యుగానికి వైతాళికుడిగా భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడని తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి చేత రోగులకు పండ్ల పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మణ్ సంయుక్త సెక్రటరీ మునేశ్వర్ సోమన్న సురేందర్,ఉషన్న,అమృత రావు పాటిల్, రమేష్ రవి కరుణాకర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

బోథ్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)
బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పూలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ విట్టల్ , అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు కంది ప్రవీణ్,పసుల చంటి, బత్తుల రమేష్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలి

**-బిఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి**

నాగర్ కర్నూల్, (టౌన్)డిసెంబర్ 06 ప్రజా జ్యోతి

అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని



బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్.నాగం శశిధర్ రెడ్డి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం సమాజానికి చైతన్య పరిచే కార్యక్రమాలు ప్రభుత్వం పరంగా చేపట్టాలని,యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ లక్ష సాధనకై అంబేద్కర్ ఐడియాలజీని మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అర్థం రవి, లక్ష్మయ్య, సుబ్బయ్య,సుభాష్,భీమయ్య,సత్యం, భీముడు,వెంకటేష్,చారి లు పాల్గొన్నారు.

# పాలెం వెంకన్న స్వామికి వెండి ముడుపులు సమర్పణ

నాగర్ కర్నూల్ డిసెంబర్ 06ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలవేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి హైదరాబాద్ పటాన్చెరువుకు చెందిన నల్లేటి యుగంధర్ సునీత,నల్లెటి నాగరాజు సుగుణ కుటుంబ సభ్యులు స్వామివారికి కిలోన్నర వెండి ఆభరణాలను సమర్పించారు.



ఆలయ ప్రధాన అర్చకులు రామానుజాచార్యులు భక్తులు అందజేసిన వెండి ముడుపులను స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అభిషేకానికి సుగంధ ద్రవ్యాలు పూజా సామాగ్రి కుటుంబ సభ్యులు అందజేశారని వెంకన్న స్వామికి అందజేసిన వెండి ముడుపుల విలువ సుమారు 1,50,000 ఉ ంటుందని వెండి బిందె,4 చెంబులు ఇతర ముడుపులు స్వామివారి ఆరాధనకు ఇతర సేవలకు కైంకర్యాలకు వినియోగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంతి, చక్రపాణి,సిబ్బంది బాలయ్య,పురుషోత్తం దాతలు కుటుంబ సభ్యులు రాధా గోవిందా హరి శృతి పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి

నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 ప్రజా (జ్యోతి ప్రతినిధి)

అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట చైర్మన్ గార్ల పార్టీ శ్రీనివాసులు హాజరై , పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ గోర్లపాటి శ్రీనివాసులు అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాత్కుల వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే దేశం దశ దిశలకు వ్యాపింప చేసినటువంటి వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని చైర్మన్ పేర్కొన్నారు. అంబేద్కర్ ముందు చూపు వంద సంవత్సరాల ముందు 1000 సంవత్సరాల కు అన్ని వర్గాలకు సంబంధించిన రాజ్యాంగ నీ నిర్మించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్






గంగాపురం రాజేందర్ మాజీ సర్పంచ్ హరిచంద్ర మాజీ ఎంపీపీ రామనాథం కౌన్సిలర్లు తగురం శ్రీనివాసులు రమేష్ గౌరీ శంకర్ లావణ్య వెంకటేష్ రాములు మహబూబు అలీ, రాష్ట్ర బీసీ సంఘం ఉ పాధ్యక్షులు కాశన్న యాదవ్ కుందా మల్లికార్జున్, నార్మల్ విష్ణు, అంబేద్కర్ సంఘం నాయకులు కొంకి విజయ్ మండారి పర్వతాలు ,మీసాల ప్రభాకర్ పెరుముల పరమేశ్వర్ కిన్నెర పాండు సీనియర్ కాంగ్రెస్ లీడర్ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో అంబేద్కర్ వర్ధంతి

నాగర్ కర్నూల్,(టౌన్) డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)

రాజ్యాంగ నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శు క్రవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు వార్డెన్ చెన్నయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని తన మేధస్సుతో ఈ దేశ స్థితి గతులకు అనుగుణంగా అంబేద్కర్ రూపొందించారని ఇట్టి రాజ్యాంగం తన దేశ ప్రజలకు మార్గదర్శకం చూపిస్తూ భారతదేశాన్ని




గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచం ముందు నిలిపిందని,ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంచడానికి పరోక్షంగా నిరంతరం సహాయపడుతుందని, అంబేద్కర్ జీవిత పర్యంతం కఠోర శారీరక మేధో శ్రమతో అందుకు దీటైన కార్యచరణతో స్వేచ్ఛ,సమానత్వం ప్రతిపాదికన సామాజిక విప్లవాన్ని గొప్పవా ముందడుగు వేయించారని,న్యాయ శాస్త్ర కోవిదుడు రాజనీతిజ్ఞుడు అణగారిన వర్గాల నాయకుడిగా మహిళా హక్కుల కోసం వారి విమోచన కోసం పోరాడిన మహనీయుడని దేశ సార్వభౌమత్వం కాపాడడం వారికి మనమిచ్చే నివాళి అని అన్నారు.కార్యక్రమంలో కోశాధికారి వెంకట్ చెట్టి, సభ్యులు పాండు, వెంకటరెడ్డి, రాములు,సింహారెడ్డి, ప్రభాకర్,పాండురంగయ్య, సంజీవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అంబేద్కర్ సూచించిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, డిపిఓ రామ్మోహన్రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్ చిన్న కిష్టయ్య, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాల సాధనకు కృషి చేయాలి

**-బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాళ్ల నిరంజన్**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే బాబా సాహెబ్ అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్. కాళ్ళ నిరంజన్ అన్నారు.శు క్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ



సంక్షేమ సంఘం పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశా సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే బిఆర్ అంబేద్కర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన బి ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం,ఆర్థిక,రాజకీయ,విద్య ఇలాంటి అన్ని రంగాలలో సమానత్వంగా సామాజిక న్యాయం జరిగే విధంగా కృషిచేసిన మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి,నేష లక్ష్మయ్య,తీగల భాస్కర్,మధు,నవీన్,మల్లేష్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

- **అంబేద్కర్ అందరివాడు**
- **కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న**

**టీం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు**

- **బండారి సునంద్ ఆర్ఎస్పిటీం**

గద్వాల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 06:

శుక్రవారం రోజున అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ,, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలంటూ స్లోగాలు ఇస్తూ మాట్లాడడం జరిగింది అంటరానితనం. అసమానతలు వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకు నడవాలని కోరడం జరిగింది.అదేవిధంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశలను కొనసాగించాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ కోరారు. అదేవిధంగా అంబేద్కర్ వర్ధంతిని మరియు జయంతిని ఘనంగా నిర్వహించాలని కొమ్మల ప్రవీణ్ రాజ్ కోరడం జరిగింది.అదేవిధంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని కొందరికి మాత్రమే ఇవ్వలేదు అందరికీ ఇవ్వడం జరిగింది కాబట్టి అంబేద్కర్ కొందరువాడు కాదు అందరివాడు అనీ కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలిపారు.భారత రాజ్యాంగ ప్రదాత,దేశ పాలనా మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నేడు.బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానం.ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ మన బడుగు బలహీనవర్గాల కోసం ఎంతో త్యాగం చేశారని బాబాసాహెబ్ త్యాగాన్ని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను ఫలం చేయాలని సునంద్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో



లాజర్, రాజారత్నం, సామెన్ ప్రకాష్, ప్రకాష్,ప్రెనిష్,రవి,ఎం యువరాజ్,ఆనంద్,ధని,జాషువా,ఎజ్రా, మున్సిపాలిటీ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శం

**ఎమ్మార్పీఎస్ కే.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య**

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 06:

కే.టి.దొడ్డి మండలం భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలిచాడు కే.టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య తెలిపారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కే.టి.దొడ్డి మండలకేంద్రంలోని,మరియు గువ్వలదిన్నె గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జంబయ్య మాట్లాడుతూ,,దేశంలో అనగారిన అట్టడుగున ఉన్నవర్గాల ప్రజలకోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.ఆయన అందించిన ఫలాలే నేడు అట్టడుగు వర్గాలు అనుభవిస్తున్నాయని ఉన్నత పదవులను అధిరోహిస్తున్నాయని తెలిపారు.మనదేశంలో భారత రాజ్యాంగం ప్రకారమే ఏవిధులైన నిర్వర్తించాల్సి ఉ ందన్నారు.భారతదేశం ఉ న్నంతకాలం బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాయప్ప,నక్కలి నర్సింలు,చిన్న వీరప్ప,నర్సిములు, గోపి,శివతదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, డిసెంబర్ 6( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామనికి చెందిన గుమ్మ కొండా రాములు అకస్మాత్తుగా మరణించాడు.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ మృతదేహంపైపూలమాలవేసి నివాళులర్పించారు



అనంతరం మృతుని కుటుంబాన్ని 17000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. వారి వెంట గుమ్మ కొండా రాజు,చిక్కొండ అంజనేయులు,ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, గుమ్మ కొండా వినయ్ , గుమ్మ కొండ ఎట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి అక్టోబర్ 6( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గుమ్మకొండ చిన్న రాములు ఆకస్మాతుగా మృతి చెందాడు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబాన్ని పరమార్శించి, మృతుని కుమారుడు జలెందేర్ కు 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మృతుని కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని ఆధుకుంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట దేవాలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,వైస్ ఛైర్మెన్ శ్యామ్ సుంధర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి, నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య,కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండబీరయ్య,డొక్కా జంగయ్య,నాప మల్లయ్య, కుమ్మరి శ్రీరాములు, ఎముక రాము, చిక్కొండ శ్రీశైలం, డొక్కా బాల్ రాజ్,గుమ్మకొండ వెంకటయ్య, ఎముక జంగయ్య, పిప్పల్ల బుచ్చయ్య, పెరుమాల్ల ఆంజనేయులు, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ప్రభాకర్, గుమ్మకొండ మల్లేష్,గుమ్మకొండ నితిన్,మొక్తాల పవన్,తోటపల్లి నర్సింహా,డొక్కా శ్రీశైలం, తోటపల్లి యశ్వంత్, గుమ్మకొండ శివ తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

అలంపూర్, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):

గత రెండు సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ - కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహా సభల సన్నాహక సమావేశం శుక్రవారం ఆలంపూర్ లో జిల్లా అధ్యక్షుడు కె.తిప్పన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్ టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు.



రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం అలంపూర్ లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రమేష్ జిల్లా కార్యదర్శి చక్రధర్, కుమార్ నాయుడు, బీసన్న, తిమ్మప్ప, మదిలేటి, రమణ, చంద్రకాంత్, రాజశేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**పర్వతగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలకేంద్రలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకుని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు,ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, పీసారి వెంకటస్వామి, ఎడెల్లి ప్రదీప్, మాడుగుల పరుష రాములు,నాదారపు యాకయ్య, అక్కల రాజు, నీరటి సంపత్, కొప్పు సంపత్, నీరటి రాజశేఖర్, చీదురాల ప్రకాష్ , చీదురాల అశోక్,చెన్నూరి భిక్షపతి, సమ్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైండోవర్



**రాయపర్తి ,డిసెంబర్ 6, ప్రజా జ్యోతి.** గురువారం హైదరాబాద్ లో హరీష్ రావు, పార్టీ ఎమ్మెల్యే ల, అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కు శుక్ర వారం రోజు రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలోశుక్ర వారం రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా ఈ నిరసన కార్యక్రమనికి వెళ్లకుండా పోలీస్ స్టేషన్ లో బైండోవర్ చేసిన రాయపర్తి పోలీస్ లు. బైండోవర్ అయిన వారిలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, మండల పార్టీ నాయకులు చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఎండీ మన్నాను, తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**రాయపర్తి, డిసెంబర్ 6, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం వారి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల బి ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం, మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, ఉపేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి




**రాయపర్తి ,డిసెంబర్ 6, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం భారత రాజ్యాంగ ప్రదాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, మండల పార్టీ నాయకులు ఉబ్బని సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

* ప్రజా రగ్ జోళ్ యాత్రను విజయవంతం చేయండి.
* సేవాలాల్ సేన టౌన్ అధ్యక్షులు బానోత్ నరేష్ నాయక్.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి డిసెంబర్ 6.** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లచ్చిరం తండా లో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షులు భానోత్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా నరేష్ నాయక్, మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర* తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భూపాలపల్లి జిల్లా లో నిర్వహించనున్నారు . భూపాలపల్లి జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి మండలంలో ఉన్న అన్ని తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు.ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచి వేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి పోడు పట్టాలు రాని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి 20 ఎకరాలకు రైతు భరోసా పెంచాలి ప్రైవేట్ పరిశ్రమ రంగాలలో సమతా జడ్జిమెంట్ నిబంధనలు అమలు చేయాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని అదేవిధంగా మన లంబాడి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు అలాగే టౌన్ ఉపాధ్యక్షులుగా బానోత్ సంతోష్ నాయక్ ను, కార్యదర్శి గా శ్రీకాంత్ నాయక్ ను, నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బానోతు సమ్మయ్య నాయక్, బానోత్ వెంకటేష్ నాయక్, శ్రీకాంత్, బిక్షపతి, వసురం, బానోతు సారయ్య , అజ్మీర్ రమేష్, సంతోష్, రాకేష్, అజ్మీరా సురేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దాం.

**రాయపర్తి, డిసెంబర్ 6 ,ప్రజాజ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి లో భాగంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి రాష్ట్ర నేత కందికట్ల విజయ్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ ప్రపంచ మేధావి ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడు అని అన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎనగందుల శ్రవణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు ఆర్థికంగా ఎదగాలని అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ విచ్చేసి మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుడు దళిత బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహానుభావుడు అని అన్నారు .ఎం ఎస్ పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలు వయజనులు నిరక్షరాస్యులు అందరికీ ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు అని అన్నారు. అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన ప్రదాత అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గారే నరేష్ మాదిగ పీరని రాజు మాదిగ చిన్న పెల్లి రమేష్ మాదిగ కందికట్ల శ్రీనివాస్ మాదిగ మైస మహేందర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది వైఫల్యాలపై బీజేపీ బైక్ ర్యాలీ



**తొర్రూరు, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బీ జె పీ శ్రేణులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ఏడాది కావస్తున్నా ఈనాటికీ హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని, అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని ఎద్దేవా చేశారు.పించన్లు ,నిరుద్యోగ భృతి,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు 2500/, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు 12000/,యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి అనేక ఉచిత హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అని తెలిపారు.ప్రజా పాలనా కాదు ఇది ముమ్మాటికీ ప్రజా కంఠక పాలనా అని,6గ్యారెంటీలు-66 మోసాలు పేరుతో బీజేపీ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జీషీట్,నిరసన ర్యాలీలు, బహిరంగ సభ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈబైక్ ర్యాలీ లో బీజేపీ నాయకులు రచ్చ కుమార్,గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్,కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్, కొండ యాకన్న, నడిగడ్డ సందీప్, భాస్కర్ నాయక్, నిమ్మల సంపత్, శివ గణేష్,ఉదయ్, విశాల్, సురేష్,సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువజనకాంగ్రెస్ జిల్లాప్రధానకార్యదర్శి గావైనాలయశ్వంత్

**టేకుమట్లడిసెంబర్06 ప్రజాజ్యోతిన్యూస్:** గతనెలసెప్టెంబర్లో జరిగినతెలంగాణరాష్ట్ర యూత్ కాంగ్రెస్ఎన్నికలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా టేకుమట్లమండలంలోని రామకిష్టపూర్(టి)గ్రామవాస్తవ్యులు వైనాలయశ్వంత్ఎన్నికయ్యారు.తనకోసంకష్టపడినటువంటిప్రతి ఓ క్కయువజనకాంగ్రెస్ నాయకులకు,

సీనియర్

నాయకుల కుఅలాగే టేకుమట్లమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట గిరి సతీష్ గౌడ్ మరియు మాజీయూత్ జిల్లా అధ్యక్షు డుబండ శ్రీకాంత్ కువైనాలయశ్వంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు యువజన కాంగ్రెస్ పార్టీఏపనిఅప్పజెప్పిన తానుసమర్థవంతంగా పని చేసినావంతుగా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుక వెల్లుతా ననితన పదవికిన్యాయం చేస్తానని ఆయన అన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇసుక దందా



- పట్టపగలే ట్రాక్టర్లలో తరలింపు వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉండవు మైనర్లే డ్రైవర్లు..
- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా లైసెన్స్ లేని డ్రైవర్లు ట్రాక్టర్లో తరలుతున్న ఇసుక..

**పర్వతగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)** మండలంలోని అకేరు వాగు పరీవాహక ప్రాంతంలోని పలు గ్రామాల నుండి పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరిహద్దు మండలాలైన సంగెం, నెక్కొండ మండలాలలో ఇసుకను పలు గ్రామాలతో పాటు, వరంగల్ జిల్లా కేంద్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**డ్రైవర్లకు లైసెన్స్ లేదు.. ట్రాక్టర్లకు నెంబరు ప్లేటు ఉండవు....**

గుట్టు చప్పుడు కాకుండా లైసెన్స్ కూడా డ్రైవర్లు నెంబరు ప్లేటు లేని వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా మండల సరిహద్దు దాటుకుని రోజుకు పదుల సంఖ్యలో ఇసుక వాహనాలు వెళ్తున్నాయి. ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఎక్కువగా మైనర్లే నడుపుతున్నారు. ఇసుక వాహనాలను డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల ఇతర వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

ఓవర్ స్పీడ్తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న పట్టించుకోనే నాథు డేలేడని, పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామమా త్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా పోలీసు, రెవెన్యూశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

అధికారులు స్పందించి ఇసు క అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 6.**డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు (1891 ఏప్రిల్ 14 - 1956 డిసెంబరు 6) ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.పురపాలక సంఘ కార్యాలయం, భూపాలపల్లి యందు ఈరోజు చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ సెగ్గం వెంకట రాణి సిద్దు మరియు మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్ , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ కోసం చేసినటువంటి అన్ని సంఘ సంస్కరణలనుస్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి రమేష్ , మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి మానస మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ వై అశోక్ కుమార్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన : మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



**ప్రజా జ్యోతి / నర్సంపేట** ఇటీవల ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి గారి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన తుమ్మలపెల్లి సందీప్, తోపాటు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన పొదిల్ల నరేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, లను ఈరోజు నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ గారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్లావత్ పద్మబాయి, తూటి పావని, బుర్రి సునీత, నెక్కొండ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, సిటీ ప్రధాన కార్యదర్శి బాణాల ప్రసన్న, నల్లబెల్లి మండల అధ్యక్షులు చెల్పూరి జ్యోతి, ఖానాపూర్ మండల అధ్యక్షులు మందడపు పార్వతి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బండి పద్మ, నెక్కొండ మండల అధ్యక్షులుతాటిపర్తి నాగేంద్రమ్మ, దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు రాజమల్లు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు

### భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని తుంగతుర్తి మాజీ శాసన సభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకను పురస్కరించుకొని శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మహనీయుని విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ...భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికి ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కల్లెట్లపల్లి శోభన్, నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ ఈరోజి, చెరుకు పరమేష్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, ఆకారపు భాస్కర్, బొంకూరు శ్యాంసుందర్,కొండగడుపుల వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి దశ దిశ చూపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే మందుల సామెల్
### తుంగతుర్తి లో ఘనంగా రాజ్యాంగ నిర్మాత వర్ధంతి

తుంగతుర్తి, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంటరానితనం, అసమానతలు, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని,కోట్ల



మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకు సాగుతున్నారని, రాష్ట్రంతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండోస్ చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్,పట్టణ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, నల్లు రామచంద్రారెడ్డి, దాసరి శ్రీను, కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, గుండగాని సుధాకర్,యువజన సంఘం సభ్యులు రాంబాబు, మిట్టగడుపుల పురుషోత్తం,అశోక్, నరేష్, నవీన్, జలంధర్, కత్తుల నరేష్, మధు, వ్యాయామ ఉపాధ్యాయుడు అంబేద్కర్, మల్లెపాక రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

అడ్డగూడూర్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి),

అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో ప్రపంచ మేధావి , భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , భారతరత్న %ణతీ.దీ=% అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సామాజిక ఉద్యమకారుడు, యువనాయకుడు కమ్మంపాటి కుమార్ ఈ సందర్భంగా కుమార్



మాట్లాడుతూ నా జీవితం నాకోసం కాదు నా దేశం కోసం అంటూ భారతదేశ ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆ మహనీయుడి అంబేద్కర్ ఆయన బాటలో నడుస్తూ వారి ఆశయసాధనకై నిరంతరం కృషితో, రాజ్యాధికారం దిశగా ప్రజలను చైతన్యపరుస్తామని తెలియజేశారు. సమ సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్ తన గారిన వర్గాలకు సమన్యాయం దక్కేల కృషి చేసిన ఆయన త్యాగం మరలేనిదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పంగ యాదగిరి, దళిత ఉద్యమ నాయకుడు గూడెల్లి భాస్కర్, కళాకారుడు బోనాల నరేందర్, తోట మహేష్, సతీష్, నర్సింహ, రామ్, రిషి తదితర బహుజనులు పాల్గొన్నారు.

# రానున్న నాలుగు సంవత్సరాల లో ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి 0.3 టిఎంసి నీటి విడుదల
- వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తికి కృషి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- సిఎం ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన, పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ తో కలిసి నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పైలాన్ ను, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద నిర్వహించనున్న పూజా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలల ప్రాజెక్టు అని, ముఖ్యంగా కరువు ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెములకు ఉదయ సముద్రం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టు గొప్ప



విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టుకు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్లములకు 0.3 టిఎంసి నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములకు సంబంధించి నిధులు, అనుమతులు, టెక్నికల్ శాంక్షన్ అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తామని, వారం రోజుల్లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకుగాను మిగిలిపోయిన 730 ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాగునీరు ఇస్తామని,ఈ ప్రాంతంలో మొదటి విడుతన 50000 ఎకరాలకు సాగునీరు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టుల పూర్తికి కంకణం కట్టుకున్నామని, ప్రత్యేకించి నల్గొండ జిల్లా ను సస్యశ్యామలం చేసే ఎస్ఎల్ బిసీ టన్నెల్ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ టర్మ్ లోనే ఎస్ఎల్ బీసీ టన్నెల్ పూర్తి చేస్తామని ఎస్ఎల్ బిసీ ద్వారా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి కూడా నీరు తీసుకోవచ్చని, ఎస్ఎల్బిసి ద్వారా 3 లక్షల ఎకరాలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఇటీవల ఎస్ఎల్బిసి టన్నెల్లు మిషన్ కు బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఎల్బిసి టన్నెల్ పనులు రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ఎల్బిసి టన్నెల్ నిర్మాణం పూర్తయితే ఉదయ సముద్రానికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. తమ హయాంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలిపోయిన పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమైన బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు గత



ప్రభుత్వ కాలంలో అసలు పట్టించుకోలేదని, ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజక్ట్ పూర్తి కావడం సంతోషంగా ఉందని, పూర్తి ఎడారి ప్రాంతమైన బ్రాహ్మణ వెల్లెముల చుట్టుపక్కల 1500 ఫీట్లలో బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని, అలాంటిది ఇప్పుడు ప్రాజెక్టులోకి నీరు వస్తే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అయ్యి 2 పంటలు పండడానికి అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టులోకి నీరు రావడం వల్ల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయని ఆయన అన్నారు. అలాగే ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నామని, దీంతో నల్గొండ జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేందుకు ఆస్కారం ఉందని అన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్ కుమార్, సిఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సిఎం సభకు సర్వం సిద్ధం

- నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్
- భారీగా స్వాగత తోరణాలు, కటౌట్లు
- రాజీవ్ ప్రాంగణంలో బహిరంగ సభ
- ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారిగా నల్గొండకు రేవంత్ రెడ్డి
- ఏం వరాలు కురిపిస్తారో.. ఆశగా ప్రజల ఎదురుచూపులు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపూర్తయిన సందర్భంలో నల్లగొండ జిల్లాలో వందల కోట్ల రూపాయల నిధులతో పూర్తయిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నల్లగొండ జిల్లాకు రానున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బహిరంగ సభ కోసం భారీ జన సమీకరణ చేస్తున్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం లక్ష మందితో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అయితే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నల్గొండ జిల్లాకు కు రావడం ఇదే తొలిసారి. మొదటిసారిగా ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్న సందర్భంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి కావలసిన నిధులను కేటాయించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధి కోసం ఏం వరాలు కురిపిస్తారోనని ప్రజలు ఆయన రాక కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

- **ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు**

నల్లగొండ జిల్లాలోని వందల కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసున్నారు. నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లములలో 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లముల డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ను ప్రారంభించనున్నారు. అదేవిధంగా దామరచర్ల మండలంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ 2 ఎనర్జైజేషన్ ను ప్రారంభిస్తారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో 275 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే 40 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న నర్సింగ్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తారు.అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోనే మిర్యాలగూడ రోడ్డులో సెట్విన్ ద్వారా మహిళలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అంతే కాకుండా నూతన లైబ్రరీ



భవనానికి, అదేవిధంగా కనగల్, తిప్పర్తి మండలాలకు నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తారు.

- **ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ, ఎస్పీ...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన దృష్ట్యా మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

- **2500 మందితో భారీ బందోబస్తు...**

సియం పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐజి, డిఐజి, 5 గురు ఎస్పీలు,10 మంది అడిషనల్ ఎస్పీలు,25 మంది డీఎస్పీలు,75 మంది సిఐలు, 170 మంది యస్ఐలు, 2500 మంది పోలీసు సిబ్బంది తో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం ఏర్పాటుచేసిన సభకు వచ్చే ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు,ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తించి వాటికి అనుగుణంగా ఏర్పాటు చేశారు. అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచన చేశారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆదేశించారు.

- **భారీగా స్వాగత తోరణాలు, కటౌట్లు...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం భారీగా స్వాగత తోరణాలు, కటౌటులను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రికి స్వాగతం తెలుపుతూ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల తో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ కటౌట్లు, హెూర్డింగులు, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు.

- **ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్..**

సీఎం రేవంత్ రెడ్డి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి హెలికాప్టర్ ద్వారా నల్లగొండకు బయలుదేరుతారు. మధ్యాహ్నం 2:25 గంటలకు నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లముల చేరుకుంటారు. మధ్యాహ్నం 2:40 నుండి 2:50 మధ్య బ్రాహ్మణ వెల్లముల డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ను ప్రారంభిస్తారు. 2:55 గంటలకు బ్రాహ్మణ వెల్లముల నుండి బయలుదేరి 3:15 గంటలకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు చేరుకుంటారు. 3:20 నుండి 3:40 కు థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ 2 ను ప్రారంభిస్తారు. 3:40 నుండి 4 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. 4:10 గంటలకు థర్మల్ పవర్ స్టేషన్ నుండి బయలుదేరి 4:25 కు నల్లగొండ కు చేరుకుంటారు. అనంతరం 4:30 నుండి 4:50 మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల మధ్య జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల రాజీవ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సభ లో పాల్గొంటారు.

- **జిల్లా ప్రజల ఆకాంక్షలు ఇవే...**

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు ప్రారంభోత్సవ డిపిఆర్ లో మొదటగా ప్రాజెక్టులో ఉన్న ఎడమ కాలువ మునుగోడు నియోజకవర్గం లోని కిష్టాపురం వరకు ఉంది. అయితే ప్రస్తుతం దీనిని తగ్గించి తాళ్ల వెల్లంల వరకు కొనసాగించారు. దీంతో ఫ్లోరైడ్ పీడిత





ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గం లోని ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది. కావున కాలువను కిష్టాపురం వరకు తీసుకువెళ్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో నే అత్యధికంగా బత్తాయి సాగయ్యే జిల్లా నల్లగొండ. బత్తాయి సాగుకు పేరుగాంచిన నల్లగొండ జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

రైతులు ఆయిల్ ఫామ్ వైపు మల్లుతున్న తరుణంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ ను ప్రోత్సహిస్తున్న మార్కెటింగ్ సౌకర్యం లేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఎస్ఎల్బీసీకి ఇచ్చిన ప్రాధాన్యతను నక్కల గండి, డిండి ఎత్తిపోతల పథకాలకు కూడా ఇవ్వాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

- **ఉస్మానియా కళాశాల తరహాలో అభివృద్ధి చేయాలి...**

నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఉస్మానియా మెడికల్ కళాశాల తరహాలో అభివృద్ధి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. మెడికల్ కళాశాలలో పిజి, సూపర్ స్పెషాలిటీ కోర్సులను ఏర్పాటు చేయాలి. నూతనంగా ఏర్పాటు చేసిన భవనంలో సెమినార్ ఏర్పాటు చేసుకోవడానికి ఆడిటోరియం, ఈ లైబ్రరీని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పాత మెడికల్ కళాశాల నుండి నూతన మెడికల్ కళాశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. అయితే కళాశాల లో మెరుగైన విద్య కోసం కావలసిన ప్రొఫెసర్, ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

# అట్టడుగు బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.


**టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ.**

**టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04(ప్రజాజ్యోతి):

రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి,అట్టడుగు బడుగు,బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వలనే పేద,దళిత వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని తెలిపారు.రాజ్యాంగ మౌలిక సూత్రాల అనుగుణంగా ప్రజలకు స్వేచ్ఛ,సమానత్వం,ప్రజలకు కల్పిస్తూ పాలకులు ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని చెప్పారు.దేశ ప్రజలకు ఆయన ఒక దిక్సూచి అని కుల వివక్షత సామాజికపరమైన అసమాన తలకు వ్యతిరేకంగా ప్రజలకు సామాజిక న్యాయం కావాలనే సంకల్పంతోనే రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని,పేద ప్రజల అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎమ్మార్పీఎస్





రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాదిగ,జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్,పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు,ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె అశోక్,మంద మహేష్,చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య రజక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం




ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్, ఈ సమాజానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించడంలో కీలక భూమిక పోషించిన జ్ఞాని మరియు న్యాయవాది వారి యొక్క ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసంతరావు పిల్లి. శ్రీకాంత్, పులి జైపాల్, బిట్ల రవి, తుకారం, గంగారం, గంగా ప్రసాద్, ఏరేటి నారాయణ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఏస్ | 8712686112 |
| ఎమ్టిపో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో నిజామాబాద్ జిల్లా పనితీరు భేష్

* రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి కితాబు
* ఈ.ఆర్.ఓ కార్యాలయాలు, ఈవీఎం గోడౌన్ ల సందర్శన
* రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమీక్ష




ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, డిసెంబర్ 06 : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాల అమలులో నిజామాబాద్ జిల్లా యంత్రాంగం పనితీరు భేషుగ్గా ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) సి.సుదర్శన్ రెడ్డి ప్రశంసించారు. ఇతర అన్ని జిల్లాలతో పోలిస్తే ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన, మార్పులు, చేర్పులకు సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారని సంతృప్తి వెలిబుచ్చారు. జిల్లా పర్యటనకు హాజరైన సీఈఓ సుదర్శన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి నిజామాబాద్ నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో కొనసాగుతున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ ఆఫీసును, బోధన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గల బోధన్ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ ఆఫీసులను సందర్శించారు. నోటీసు బోర్డులపై అతికించిన ముసాయిదా ఓటరు జాబితాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామాల మార్పు, పేర్ల తొలగింపు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో మార్గదర్శకాలు పాటించారా లేదా అని రికార్డులను పరిశీలించి నిర్ధారణ చేసుకున్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఆన్లైన్, ఆఫ్ లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఈ.ఆర్.ఓలకు కీలక సూచనలు చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుండి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, బోధనేతర విధుల్లో కొనసాగే వారి పేర్లు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటరు జాబితాలో ఉండకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని హితవు పలికారు. ఓటరు జాబితా నుండి మృతి చెందిన వారి పేర్లు తొలగించే సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం జత చేయాలని, కుటుంబ సభ్యుల నుండి నిరభ్యంతర పత్రం తీసుకోవాలని సూచించారు. జిల్లాకు ఆనుకుని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం ఉన్నందున, పొరుగు రాష్ట్రంలో ఓటు హక్కు కలిగి ఉన్న పలువురు స్థానికంగా కూడా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట అర్హులైన వారి దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని అన్నారు.

అనంతరం సీఈఓ వినాయకనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బీ.యూలు, సీ.యులు, వీవీ.ప్యాట్ ల భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. సీసీ కెమెరాలు సక్రమంగానే పని చేస్తున్నాయా లేదా అని గమనించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు కలిగి ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సీఈఓ సమీక్ష జరిపారు. ఎస్.ఎస్.ఆర్ ప్రక్రియలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ కు వివరించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయని, ఇకముందు కూడా ఇదే తరహా శ్రద్ధ చూపాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, శాసనసభ, పార్లమెంటు సాధారణ ఎన్నికలు ముగిసినందున ప్రస్తుతం లభించిన వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా ఓటరు జాబితా రూపొందేలా కృషి చేయాలని హితవు పలికారు. ఒక కుటుంబానికి చెందిన సభ్యులందరు ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూసుకోవాలని, చిరునామాలో తప్పులు, మార్పులు ఉంటే సరిచేసుకోవాలని, ఓటరు లిస్టులో ఫోటో స్పష్టంగా ఉండాలని అన్నారు. ఎస్ఎస్ఆర్ లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేయాలని, క్రమం తప్పకుండా వారితో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా గుర్తింపు పొందిన పార్టీలకు తెలియజేయాలని అన్నారు.

**ఈ నెల 9 వరకు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్ల నమోదుకు అవకాశం : కలెక్టర్**

నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల (డిసెంబర్) 9 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ సందర్భంగా సూచించారు. ఆన్లైన్ లో లేదా ఏఈఆర్ఓ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# అసెంబ్లీ అయ్యే లోపు బకాయిలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా




* కామారెడ్డి శాసన సభ్యులు బిజెపి ఎల్ పి, ఉప నేత కాటిపల్లి వెంకట రమణ రెడ్డి
* ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి
* పోలీసులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్స్, టి ఏ, డి ఎ లు వెంటనే చెల్లించాలి

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి పోలీసులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్స్, టి ఏ, డి ఎ లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ విరమణ పొందిన ఉద్యోగస్తులకు కూడా ప్రభుత్వం బకాయి పడిందన, రైతులను, విద్యార్థులను, జర్నలిస్టులను, మహిళలనే కాదు చివరికి ఉద్యోగస్తులను కూడా రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తుందని,అసెంబ్లీ అయ్యే లోపు బకాయిలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని కామారెడ్డి శాసన సభ్యులు బిజెపి ఎల్ పి, ఉప నేత కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ధర్నా చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఉద్దేర మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి గారు ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలకు దోకా ఇచ్చారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలనీ డిమండ్ చేశారు. పోలీసులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్స్ టి ఏ,, డి ఎ లు వెంటనే చెల్లించాలనీ అన్నారు. చివరికి ఏళ్ళ తరబడి ప్రజా సేవ చేసి పదవి విరమణ పొందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తులకు కూడా ప్రభుత్వం బకాయి పడిందనీ అన్నారు. ఏడాది కాలంగా రైతులను, విద్యార్థులను, జర్నలిస్టులను, మహిళలనే కాదు చివరికి ఉద్యోగస్తులను కూడా రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తు వస్తుందని అన్నారు. ఈ అసెంబ్లీ అయ్యే లోపు బకాయిలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ లు నరేందర్, శ్రీనివాస్, నాయకులు వేణు, సంధ్య, యాదమ్మ, హారిక, రవీందర్, భూపాల్ రెడ్డి, శ్రీధర్, అనిల్, సురేష్, బుమేష్, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రతాప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధ్యక్షునిగా డాక్టర్ ఆర్ దేవేందర్



భిక్కనూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ): కామారెడ్డి జిల్లా టిజిఓఎస్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలను రాష్ట్ర నాయకులు నిర్వహించారు. ఎన్నికల్లో మూడోసారిగా బిక్కనూర్ పశువైద్యాధికారిగా పనిచేస్తున్న ఆర్ దేవేందర్ కామారెడ్డి టి జి ఓ ఎస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గతంలో ఉమ్మడి జిల్లా వెటర్నరీ డాక్టర్ సంఘం అధ్యక్షులుగా, మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా గతంలో బీసీ వెటర్నరీ డాక్టర్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేశారు. వెటర్నరీ డాక్టర్ గా ఆరుసార్లు ఉత్తమ పశువద్యాధికారిగా అవార్డు అందుకున్నారు. రెండు పర్యాయాలు బెస్ట్ టి జీవో సైన్స్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు రాష్ట్రస్థాయిలో ఉత్తమ డాక్టర్స్ అవార్డులు సంఘ సేవలో అత్యుత్తమ గా రాణిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఆయనకు సంఘ సభ్యులు మిత్రులు అభినందించారు.

# ఎలాంటి తప్పులు లేకుండా ఫైనల్ ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

**తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**



కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): ఎలాంటి తప్పులు లేకుండా ఫైనల్ ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ లో కలెక్టర్ తో కలిసి ఈఆర్ఒ లు, ఏఈఆర్ఒ లు, సూపర్వైజర్ లు, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సిద్ధం చేయాలని అన్నారు. ప్రతీ సంవత్సరం భారత ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, ఫోటోల మార్పు వంటివి సరిచేయవచ్చుని తెలిపారు. ఓటరు జాబితాను పరిశుభ్రంగా తయారుచేయడానికి ఇది ఒక సువర్ణావకాశం అని తెలిపారు. ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా జాబితాను సవరించవచ్చుని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి పరిశీలన చేయాలని, ఆ పరిశీలనలో ఓటరు స్థానికంగా ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వెళ్ళిపోయారా, తాత్కాలికంగా వెళ్ళారా, ఫోటో లో మార్పులు చేయాలా అనేవి పరిశీలన చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు ఓటరు జాబితాలను పరిశీలించాలని, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు క్షేత్ర పరిశీలన చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈ.ఆర్.ఓ.లు కూడా సూపర్ చెక్ చేయాలని అన్నారు. ఒకే కుటుంబంలోని వ్యక్తుల ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండేవిధంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ పర్యటనలో ఎలాంటి తప్పులు కనబడకుండా ప్యూరిఫై చేయాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో వారం వారం సమావేశాలు నిర్వహించాలని, ఓటరు జాబితా సవరణలపై చర్చించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. అట్టి విషయాన్ని ఆ సమావేశం మినిట్స్ లో నమోదు చేయాలని తెలిపారు. ఏం.ఎల్.సి. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటరు జాబితాలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరి పేరు నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేటు కళాశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది ఓటర్లుగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సూచనలు పాటించుటకు చర్యలు తీసుకొంటామని, తప్పులు లేకుండా ఓటరు జాబితాను తయారు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాల్వంచ మండలం వాడీ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 46 బూత్ స్థాయి అధికారిని సేవలు సంతృప్తిగా ఉన్నందున భారత ఎన్నికల కమీషన్ అభినందించి బి.ఎల్. ఒ. ఈ - పత్రికలో ప్రచురించినందుకు నిమ్మల లీల ను శాలువాతో సన్మానించారు. అంతకుముందు రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బూత్ స్థాయి అధికారుల రికార్డు లను ప్రధాన అధికారి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, మన్నె ప్రభాకర్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ అడుగుజాడల్లో మోది పాలన



కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగు జాడల్లో మోది జి పాలన కొనసాగుతుందని, ఆయన కలల సాకారం కోసం బీజేపీ పాటు పడుతుందనీ అన్నారు. ఎన్నో అవమానాలు,మరెన్నో ఛీత్కారాలు ఎదుర్కొన్న ఆయనకు అవే జీవిత పాఠాలు, అవరోధాలనే అందలం గా మార్చుకున్న మహనీయుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ అని, భారతదేశాన్ని గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదనీ, ఎంతమంది ఎన్ని రకాలుగా ప్రలోభపెట్టినా విదేశీ మతాల వైపు కన్నెత్తి చూడని నిజమైన భారతీయతకు ఆయన నిలువెత్తు రూపం ఆయన అని అన్నారు.

## దేవునిపల్లి పరిధిలో హై టెన్షన్ వైర్ల కింద 83 ఫీట్ల రోడ్డు తప్పని సరిగా ఉండాలి

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లే అవుట్ లలో ఉన్న సౌకర్యాలు, రోడ్డు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల ను పట్టణ టిపిఓతో కలిసి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణరెడ్డి పరిశిలించడం జరిగింది..ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లా డుతూ, కామారెడ్డి పట్టణ పరిధిలో బృందావనం గార్డెన్స్ నుండి లింగాపూర్ దేవుని పల్లి తరక, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనక నుండి కామారెడ్డి సబ్ స్టేషన్ వరకు ఉన్న అన్ని లె అవుట్ లను పరిశీలించడం జరిగిందనీ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే లే అవుట్ యజమానులు ఇష్టా రాజ్యంగ ఏర్పాటు చేస్తే సహించేది లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లె అవుట్ లకు అనుమతులు ఉండవనీ అన్నారు. దేవునిపల్లి పరిధిలో హై టెన్షన్ వైర్ల కింద 83 ఫీట్ల రోడ్డు తప్పని సరిగా ఉండాలనీ హై టెన్షన్ వైర్ల కింద రెండు వైపులా 33 ఫీట్ల రోడ్డు తప్పని సరి అని అన్నారు. లె అవుట్ లలో ఎక్కడ ఎలాంటి అవతవకలు ఉన్నా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనీ సూచించారు.

## నేడు కామారెడ్డి జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన వివరాలు



కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6( ప్రజాజ్యోతి): పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె. మదన్ మోహన్ రావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటన వివరాలు ఉదయం 8.30 గంటలకు మద్నూర్ మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శం కుస్థాపన చేస్తారు.అనంతరం మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11 గంటలకు కౌలాస్ పూర్ కోటను సందర్శిస్తారు.మధ్యాహ్నం 12.15 గంటలకు నిజాంసాగర్ ప్రాజెక్ట్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 1.15 గంటలకు లింగంపేటలో నాగన్న బావిని సందర్శిస్తారు.మధ్యాహ్నం 3. 20 గంటలకు నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలో త్రిలింగ రామేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం అంతరం సాయంత్రం 4 గంటలకు పోచారం ప్రాజెక్ట్ ను సందర్శిస్తారు.

## మంత్రి జూపల్లి కృష్ణా రావు కామారెడ్డి జిల్లా పర్యటన

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రోహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు శనివారం (07-12-2024) కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 న ఉదయం 6-30 ని.లకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం గం.8-30 నీ.లకు జుక్కల్ నియోజక వర్గం మద్నూర్ మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ కు ఫౌండేషన్ చేస్తారని, అనంతరం మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొంటారని తెలిపారు.

ఉదయం 11 గంటలకు జుక్కల్ మండలంలోని కౌలాస్ ఫోర్ట్ ను పరిశీలన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12-15 నీ.లకు నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను చూస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1-15 ని.లకు లింగంపేట్ నాగన్న బావి నీ చూస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు ఎల్లారెడ్డి నియోజక వర్గం ఏం.ఎల్. ఏ. క్యాంపు కార్యాలయం కు వెళతారని తెలిపారు. మధ్యాహ్నం గం.3-20 నీ.లకు నాగిరెడ్డి పేట మండలం తాండూర్ త్రిలింగ రామేశ్వర స్వామి దేవాలయం కు వెళతారని, మధ్యాహ్నం గం.4- 00 లకు పోచారం ప్రాజెక్ట్ చూస్తారని తెలిపారు. అనంతరం తిరిగి హైదరాబాద్ కు వెళతారని తెలిపారు.

# విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సీఐపై చర్యలు తీసుకోవాల్సిందే

-టియు డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



అందోలు, డిసెంబర్06 (ప్రజాజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటనలో వెలుగు జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్ పై, ఇతర పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని టి యు డబ్ల్యూ జే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ క్రాంతికి జిల్లా ఎస్పీ రూపేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ సూచన మేరకు శుక్రవారం నాడు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లా పౌరసంబంధాల అధికారి పిలుపుమేరకే జిల్లా కేంద్రం నుంచి జోగిపేట నుంచి ఇతర ప్రాంతాల నుంచి మంత్రి పర్యటనను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు తరలి వెళ్లారని ఆయన అన్నారు. అయితే ఫోటో జర్నలిస్టులు ఫోటోలు తీస్తున్నప్పుడు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారని ఇదంతా వీడియోలో స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణ ఎంతగా నచ్చ చెప్పినప్పటికీ వినిపించుకోకుండా అక్కడ ఉన్న ఇతర పోలీస్ సిబ్బందిని కూడా రెచ్చగొట్టడం బయటికి తీసుకెళ్లండి అంటూ హుకుం జారీ చేయడం జరిగిందన్నారు. మంత్రి పర్యటనకు బందోబస్తు కల్పించడంలో పోలీసులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో, అదే ప్రోగ్రామ్ ను కవర్ చేసేందుకు జర్నలిస్టులు కూడా వచ్చారని పేర్కొన్నారు. తాము మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్టుగా, మీడియా ప్రతినిధులు పని లేక వచ్చినట్టుగా పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమని అన్నారు. భవిష్యత్తులో పోలీసుల వైఖరి ఇలాగే ఉంటే కచ్చితంగా ప్రతిఘటిస్తామని, అడుగడుగునా నిరసన తెలియజేస్తామని యాదగిరి హెచ్చరించారు. తమ సంఘానికి ఉద్యమాలు చేయడం, ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టడం కొత్త కాదని ఆయన గుర్తుచేసారు.

జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ ఆధ్వర్యంలో తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. అదే క్రమంలో జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేందుకు, జర్నలిస్టుల హక్కులను రక్షించేందుకు కూడా తమ సంఘం ముందుంటుందని వెల్లడించారు. అవసరమైతే ఐక్యంగా ఉద్యమించడానికి తాము సిద్ధమన్నారు. జిల్లా ఎస్పీని, జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశామని ఆయన వివరించారు. తక్షణమే బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ జోగిపేట సీఐ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అంతకుముందు ఇదే సమావేశంలో మరికొందరు జర్నలిస్టుల పట్ల కూడా డిఎస్పీ, సిఐలు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు పోలీసుల వైఖరి మారకపోతే, తమ సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వెలుగు స్టాఫ్ రిపోర్టర్ అజిత్ మాట్లాడుతూ పోలీసుల వైఖరిని ఎండగట్టారు డిపిఆర్ఓ ఆహ్వానిస్తేనే సమావేశానికి వెళ్ళామని పోలీసులు బయటకు నెట్టి వేసిన తీరు దారుణంగా, అవమానకరంగా ఉన్నదని ఆయన విమర్శించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్ధిక్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, రాష్ట్ర నాయకుడు అన్వర్, టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకులు మసూద్ ఖాన్, రవి, ఈనాడు శీను, పాండు, డేవిడ్ దండు ప్రభు, సత్య నారాయణ, యాదగిరి, సతీష్,మురళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

*భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళులు
*ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య




చిన్నకోడూర్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూల మాల వేసి ఘనంగా సంఘం సభ్యులు నివాళులు అర్పించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో కడారు కనకయ్య, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ కంకటి రవి ,గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల కృష్ణ, ఆరుట్ల బాలయ్య , హనుమంత్,లక్ష్మణ్ యాదగిరి, మల్లేశం,ప్రశాంతు తదితరులు సంఘంకుల పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



చిన్నకోడూర్,డిసెంబర్6(ప్రజాజ్యోతి): మండల పరిధి చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆయన బాటలో ప్రయాణించాలి. పాఠ్య పుస్తకాలలో భారత రాజ్యాంగం అమలులోకి తీసుకురావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని గుర్తుచేసుకోకుంటే రాజ్యాంగం ప్రస్తావనే ఉండదు.రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన ఆయనకు వందనం.రాజ్యాంగ విలువలను, సిద్ధాంతాలను గౌరవించాలి.మన పూర్వీకులు గర్వించదగిన భారతావనిని నిర్మించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,గ్రామ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,బండి సమ్మయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం,అంబేద్కర్ సంఘ సభ్యులు గాలిపల్లి దుర్గయ్య,కనకరాజు,శ్రీకాంత్,కనకయ్య గ్రామస్తులు గొల్లపల్లి బంటి గౌడ్, గోరింతల సంపత్, వర్కోలు మల్లేశం,రాగి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న నాయకులు



జగదేవపూర్,డిసెంబర్ 06(ప్రజాజ్యోతి) శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆర్యవైశ్య నాయకులు అయిత సత్యనారాయణ, ఉప్పల ప్రవీణ్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా నాచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య నాయకులు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, రైతులు బాగుంటే దేశం బాగుంటుంది అని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని, సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని వేడుకోవడం జరిగిందని అన్నారు

## యువజన కాంగ్రెస్ లో నర్సారెడ్డి సత్తా

జగదేవపూర్:డిసెంబర్06(ప్రజాజ్యోతి) యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ లో డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సత్తా చాటారని తన మద్దతుదారులే అధికంగా గెలవడం అభినందనీయమని జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు లోకేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా నర్సారెడ్డి మద్దతుదారుడు అధ్యక్షుడుగా గెలుపొందడం అభినందనీయం అన్నారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గం లో వివిధ మండలాల అధ్యక్షులు కూడా నర్సారెడ్డి మద్దతుదారులకు గెలిపించుకోవడం జరిగిందన్నారు. ధర్మారం గ్రామం చెందిన యువనేత క్రాంతికుమార్ జగదేవపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుక పోవడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సబ్బండ వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

* ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని నిర్వహించిన
* రాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు



రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కులమత, జాతివర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు.డా.బీఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది.ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని, నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు.దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కల్పించారు.ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడు



సిద్ధిపేట ప్రజాజ్యోతి: అంబేద్కర్ గొప్ప సమాజ నిర్మాణ స్థాపకుడు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిద్దిపేటలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు ఓ ఒక్క వర్గానికో సొంతం కాదు అని ఆయన అందరివాడు అని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు హక్కులను తెలిపిన మహా నాయకుడు అని అన్నారు. ప్రజలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించడమే కాకుండా విధులను కూడా సూచించారు అని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పల్లె తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం దళితుల అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం కౌన్సిలర్ షాకీ ఆనంద్ రియాజుద్దీన్ ఆలకుంట మహేందర్ గయాజుద్దీన్ తప్పేట శంకర్ గేదహరి మధు ఫయాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా



జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ ) ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన బిఆర్ఎస్ యువ నాయకుడు మొహమ్మద్ సోహెల్ ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని బిఆర్ఎస్ యువ నాయకుడు మొహమ్మద్ సోహెల్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. హరీష్ రావు తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని, ఎన్ని కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు.ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6 గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి దేవేందర్ రెడ్డి బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఘనంగా జరుపుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండల ఈదులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మంగళవారం మండలంలోని ఈదులపల్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొహమ్మద్ సుల్తాన్ సలావుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగం లో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫీల్డ్అసిస్టెంట్.మౌలానా బేగరి. శ్రీనివాస్.బేగరి. పండు బిగరి జనార్ధన్ ఎర్రలా. ప్రైంకుమార్ ఎర్రల్ల. రాజు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో ప్రజా పాలన విజయోత్సవాలు

* ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా



రాయపోల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందని బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పిల్లలు బడికి పెద్దలు పనికి వెళ్లాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలలోపుపిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి, సవిత, కల్పన, రమణ, ఆయాలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

నర్సాపూర్(ప్రజాజ్యోతి) దేశ వ్యాప్తంగా రాజ్యాంగ విలువలు,హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ అన్నారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో గల అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అవ్వసోషణ పాటి భారత రాజ్యాంగ రూపురేకలు అక్షరాలతో దిద్దిన మహనీయుడు అంబేద్కర్.స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ భారత దేశంలో మత పరమైన,కుల పరమైన విద్వేషాలు రూపుమాపలేదని పాలకులపై మండిపడారు.అంబేద్కర్ అనేక ఉద్యమాలతో సాధించిన అనేక హక్కులను బిజెపి కలరాయాలని చూస్తుంది. ఇప్పటికైనా విద్వేషాలు పెంచకుండా లౌకిక విలువలు కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఎం,బీఎస్పీ మాలమహానాడు నాయకులు కడారి నాగరాజు, కల్లూరి సంజీవ,మైసయ్య,మణయ్య,నరేష్,యాదగిరి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

సిద్దిపేట ప్రజాజ్యోతి : పట్టణంలోని కేసీఆర్ నగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన కూరపాటి పుష్ప బాలరాజు దంపతుల పుత్రికయిన రుచిత వివాహ నిమిత్తం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని క్లబ్ చైర్మన్ లగిశెట్టి నరసింహులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ లగిశెట్టి నరసింహులు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ మహేష్, ఇప్పకాయల శ్రీహరి, అరగొండ మల్లేశం, గడ్డమీద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



సిద్దిపేట(దుబ్బాక)ప్రజాజ్యోతి: దుబ్బాక పట్టణంలోని డాక్టర్ బి, ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ లింగం సెక్రటరి ఆస రాజశేఖర్ , బావాజీ శ్రీనివాస్, బిపేట ప్రభాకర్, కౌన్సిలర్ ఆస యాదగిరి , కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, తునికి సురేష్, కాల్వ బలరామ్, పల్నాటి రాజు, ఆస బక్కులు,కాల్వ యాదగిరి , నారి నర్సింలు, లచ్చ పేట,నర్సింలు, బైండ్ల నారాయణ, బోరెం యాదగిరి, జీడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీస్ అందజేత



జగదేవపూర్:డిసెంబర్ 06(ప్రజాజ్యోతి) సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుండి జిల్లా స్థాయిలో సమ్మె నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షణ అభియాన్ అధ్యక్షులు సంబంధించిన నోటీసులు శుక్రవారం ఎంఈఓ మాధవరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందించిన నేటికీ స్పందన లేదన్నారు. దాంతో సమ్మెకు దిగుతున్నామని ముందే చెప్పామని నేటి నుండి 9 వరకు జిల్లా స్థాయిలో సమ్మె నిర్వహిస్తామని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు గోవర్ధన్, కరుణాకర్, నర్సింలు, కవిత పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో విశ్వ మేధావి అసమానతలు లేని సమాజం కోసం అను నిత్యం పరితపించిన మహానేత భారత రాజ్యాంగాన్ని ప్రాణం పోసిన ఆర్థికవేత్తుడు న్యాయ రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అంటరాని తనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహా మేధావి భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ ఆ మహనీయునికి 68 వర్ధంతి సందర్భంగా దిగ్వాల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ జనార్దన్, రామ్ చందర్ భీమ్ వంశీ, భార్గవి, మాధవి, అంబేద్కర్ సంఘం నాయకులు యాదగిరి, ప్రవీణ్, రాములు, వెంకన్న, అశోక్, ఓంకార్, ఆనంద్, అభిలాష్, మోహన్, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణానికి బాటలు వేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

పరిగి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రంలో అంబేద్కర్, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దేవునోనిగుడా వెంకటన్న, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్



మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని వ్రాసే క్రమంలో తన భార్యాపిల్లలు చనిపోయిన కూడా ఈ దేశంలో ఉన్న పేద ప్రజల కోసం వివిధ దేశాలు తిరుగుతూ రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో పూర్తిచేసి ఈ దేశంలో ఉన్న పేదప్రజలకు బ్రతకులకు మార్గదర్శకం చేశారు అంబేద్కర్ అని ఎటువంటి హక్కులు, ఏటువంటి విధులు ఉండాలి అని చెప్పింది అంబేద్కర్ అని మహిళలకు, పేద బడుగు బలహీ వర్గాల ప్రజలందరికీ అవకాశాలు కల్పించి సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసిన మహోన్నతమైన వ్యక్తి ఈ దేశానికే దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తాజుద్దీన్, సయ్యద్పల్లి రాములు రామచంద్రయ్య, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ శుక్రవారం పరిగి పట్టణములో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో వున్నా ములనివాసి బహుజనులకు మనుషులుగా కూడా చూడని రోజుల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికి సమానంగా ఓటు హక్కును సాధించి పెట్టినారని అని అన్నారు. భారత



రాజ్యాంగం వ్రాసే క్రమంలో భార్య నలుగురు సంతానంను కోల్పోయిన కూడా ఈ దేశంలో పేద ప్రజలకోసం వివిధ దేశాలు తిరుగుతూ ఆరోగ్యం ను కూడా లెక్క చెయ్యకుండా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో భారత రాజ్యాంగం ను పూర్తి చేసి అందరికి సమాన హక్కులను కల్పించిన మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్, యువకులు అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుండి నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, రాజన్న, అంబేద్కర్ సంఘాల పరిగి డివిజన్ అధ్యక్షులు సాలెటి వెంకట్, అంబేద్కర్ సంఘాల తాలూకా నాయకులు యం శ్రవణ్ కుమార్, ఎం వి యఫ్ రాములు, గట్టుపల్లి రవి, పెద్ది రాజు, ఆనంద్ నాయక్, మోతిలాల్, బాబ్య నాయక్, రవీందర్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వమే -సనాతన ధర్మం

**దళిత సామాజిక వర్గానికి చెందిన**

**108 మంది ముత్తైదువలకు సువాసి నులకు పాదపూజ**

**తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ**



బషీరాబాద్ డిసెంబర్ 06 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన శ్రీ మానికేశ మహసంస్థానము పీఠాధిపతి తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అయిన పరమ పూజ్య శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ ఆధ్వర్యంలో డిసెంబర్ 8 ఆదివారం రోజు ఉదయము 9:30 నిమిషాలకు తాండూర్ తులసి గార్డెన్ సమానత్వమే -సనాతన ధర్మం దళిత సామాజిక వర్గానికి చెందిన 108 మంది ముత్తైదువులకు సువాసి నూలకు పాదపూజ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంలో శంకర్ స్వామీజీ మాట్లాడుతూ సనాత ధర్మంలో కులభేద లేకుండా, జాతిభేదాలకు తావు లేదని సర్వ సమానత్వమే సనాత ధర్మం అని నిరూపించేందుకు ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు గోవు పూజ యజ్ఞం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమానికి దళిత కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు

## వివాహ వేడుక లో పాల్గొన్న మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు

దోమ డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ వాస్తవ్యులైన మూలింటి చెన్నయ్య కూతురి వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమం శుక్రవారం నాడు దిర్సంపల్లి పటేల్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను



ఆశీర్వదించిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్,కొండ యాదయ్య,మూలింటి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సురేందర్



చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి): షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పనుగంటి సురేందర్ గెలుపొందారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కక్కులూరు గ్రామానికి చెందిన పనుగంటి సురేందర్ ఇటీవలే జరిగిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పోటీలో నిలబడ్డారు. మొన్న వెలువడ్డ ఫలితాలలో 289 ఓట్ల మెజార్టీతో షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందారు. అలాగే యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా హరికృష్ణ రెడ్డి, జనరల్ సెక్రెటరీ హర్షవర్ధన్ రెడ్డి లు గెలుపొందారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ... మాపై నమ్మకంతో మాకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

### -జ్ఞాన సంపదతోనే ప్రపంచాన్ని చుట్టిన అపరమేదవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### -ప్రజా సంఘాల నాయకులు

తాండూర్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీమ్ రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రజా సంఘాల నేతృత్వంలోని మహిళలు దళిత ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞాన సంపద ప్రపంచంలోనే కీర్తి ప్రతిష్టలు పొందిన మహనీయుడు అన్నారు. భారతదేశ స్వాతంత్రానంతరం రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను అభివృద్ధి మార్గంలో నడిపించడానికి భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేసి అందులో రిజర్వేషన్లను పొందుపరిచి భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా ఆలోచించిన అపర మేధావి అని చెప్పారు. ఆయన ఆశయాలైన లక్ష్యాలైన కుల నిర్మూలన కుల వివక్ష అంటరానితనం నిర్మూలించాలనె తపన కలిగిన వ్యక్తి అన్నారు. ప్రజలందరూ కూడ కుల అసమానతలు లేకుండా అందరూ సమానంగా కలిసిమెలిసి బ్రతకాలని ఆకాంక్షించారన్నారు.

ఇట్టి కార్యక్రమంలో యువకులు పెద్దలు సంఘ నాయకులలో వై.కళావతి ఎం.బాబమ్మ, కె.అనసూయ, జి.లక్ష్మి, వై.రాములమ్మ, జి. శ్యామల, ఎం.అనురాధ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య వికలాంగుల సంక్షేమ సంఘం



కార్యదర్శి గజ్జలప్ప, ఎం.వెంకటేశం, ఏ ఈ దళిత సంఘ నాయకులు సిహెచ్ రవి పి.యాదయ్య ఎన్. బాలకృష్ణ, డి.గోపాల్, ఎం. నర్సిములు, ఎం. యాదగిరి పి. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 06 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల



అధ్యక్షుడు అశోక్,ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ...ఒకప్పుడు భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచిన వారంతా ఇప్పుడు దానిని నెత్తిన పెట్టుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వారు ఒక ప్రక్క రాజ్యాంగాన్ని కీర్తిస్తూనే డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠశాలల్లో పాఠ్యాంశంగా పెట్టకపోవడం చూస్తే బుద్ధిపూర్వకంగా ప్రభుత్వాలు ఆయన్ని నిర్లక్ష్యం చేయడమే అని చెప్పక తప్పదు. భారత రాజ్యాంగం అర్థం కావాలంటే రాజ్యాంగం ఎవరు వ్రాసారు అనేదే కాకుండా ఏ మూలాల నుండి ఏ సిద్ధాంతాల నుండి రాజ్యాంగం రూపొందించబడిందో అర్థమవుతుంది. భారత రాజ్యాంగం సూత్రాలు 'ప్రియాంబుల్' వారికి అర్థమయితేనే వారు దేశభక్తిని,జాతీయ భావాలను,వ్యక్తిత్వ నిర్మాణతను కలిగి ఉంటారు అని అన్నారు..ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బందయ్యా,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ప్రభు,చాకలి యాదయ్య,కృష్ణయ్య,కేశవులు, నర్సింలు, జంగయ్య,సుందరకాండ తదితరులు పాల్గొనడం జరిగింది..

# అంబేద్కర్ సేవలు మరువలేనివి

### - ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్

### - దేవుని ఎర్రవల్లి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన గ్రామస్తులు

చేవెళ్ల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి): దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరవలేనివని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల



డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డా.బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎంతో శ్రమించారన్నారు. రిజర్వు బ్యాంక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి దేశ స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. అలాగే అనేక ఉద్యమాలు చేసి సామాజిక న్యాయంకోసం అలుపెరుగని పోరాటం చేశారు. ముఖ్యంగా మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడిన బహుముఖ ప్రజ్ఞశాలి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అర్జున్ శివయ్య, బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, మాజీ సర్పంచ్ కంకంటి శ్యామలయ్య, సామ విటల్ రెడ్డి, కరికే శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, సాకల్ పాండు, శ్రీనివాస్, మాసన్నగారి సుధాకర్ రెడ్డి, కరికే మల్లేష్, ఎదిరే రమేష్, ఎదురే రాములు, మంగలి నరసింహులు, కరికే సత్యం, ఎదిరే మల్లేష్, రాజు , ఎదిరే మాణిక్యం, రామకృష్ణ, కృష్ణారెడ్డి, మాణిక్యం, బేగరి కిష్టయ్య, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# యోగ మానవ జీవన వేదం

సంగారెడ్డి , డిసెంబర్ 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహకారముతో "ప్రజా పాలన ప్రజా





విజయోత్సవాలలో" భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్ మాట్లాడుతూ యోగ మానవ జీవన వేదమని, ప్రతిరోజు యోగ మరియు ప్రాణాయామము చేయడం వల్ల శారీరిక ఆరోగ్యముతో పాటు మానసిక వికాసము కూడా కలుగుతుందని తెలిపినారు. ప్రపంచానికి యోగాలో భారత దేశము గురువని, అందుకే ప్రతి సంవత్సరం జూన్లో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని, యోగ వల్ల ప్రపంచంలో భారత కీర్తి ప్రతిష్టలు పెరగడమే కాకుండా భారత ప్రజల యొక్క జీవన విధానాన్ని ప్రపంచ ప్రజలు అనుసరించడానికి అవకాశం ఏర్పడిందని, ప్రపంచంలో అనేక దేశాలు భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, యోగా వంటి వాటిని అనుసరించడానికి ప్రయత్నం చేస్తున్నారని, అది మన భారతదేశానికి గర్వించదగిన విషయమని తెలిపినారు. భారతదేశ పూర్వికులు భారతీయులకు అందించిన ఒక అపూర్వమైన శక్తి ,మానవ జీవితాన్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కావలసిన ఒక శక్తివంతమైన ఆయుధము యోగా అని తెలిపినారు.

యోగా అనేది ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకొని నిర్వహించే జీవన విధానం అని, ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరానికి రక్తప్రసరణ సక్రమంగా జరిగి రక్తపు పోటు తగ్గించడానికి అవకాశం ఉందని, దీనివల్ల శరీరము మరియు మనసును అదుపులో పెట్టుకుని సక్రమ జీవన విధానాన్ని మనము అనుసరించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపినారు. కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులచే యోగా మరియు ప్రాణాయామాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశ్విని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత అబ్రహం, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, ఇతర సీనియర్ అత్యాపక బృందము మరియు అధ్యాపకేతర బృందము, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సేవలు హర్షణీయం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(ప్రజా జ్యోతి ) ఎం.పి పి. ఎస్ పాఠశాలలో హ్యాండ్ రైటింగ్ శిక్షణా శిబిరాన్ని సందర్శించిన మండలవిద్యాధికారినీ జెమిని కుమారి జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సామాజిక సేవలు అభినందనీయం. చక్కని చేతిరాత విద్యార్థులకు మంచి మార్కులను సాధించి పెడుతాయని, ఆత్మ స్థైర్యాన్ని



పెంపొందిస్తాయి అని కుత్బుల్లాపూర్ మండల విద్యా శాఖ అధికారిని అన్నారు. ఎం.పి.పి. ఎస్ గురుమూర్తి నగర్ లో వారం రోజుల నుండి జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణా శిబిరాన్ని శుక్రవారం సందర్శించి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆఅందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో. ఇలాంటి ఉచిత చేతిరాత శిక్షణ శిబిరాలు నిర్వహించడం హర్షించ దగిన విషయం అని అన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన ఆ సంస్థ డైరెక్టర్ వంపు.మల్లయ్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, పి.ఆర్. టి. యు. టి . ఎస్ జాయింట్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు ధనరాజ్, దివ్య, రుఖియావిద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాండూరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -వినాయక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

తాండూర్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణంలోనే కనివిని ఎరగని రీతిలో నిర్మించిన వినాయక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిల తో కలిసి శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను





వారు పరిశీలించారు. అనంతరం తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ దంపతులతో కలిసి ఆసుపత్రిలో అందించే వైద్య సేవలపై పలు సూచనలు చేశారు. పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి వర్గాలకు అతిథులు శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు వైద్యులు ఉన్నారు.

## స్పీకర్ను మర్యాద ప్రయోగంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

మోమిన్ పేట్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ) మోమిన్పేట్ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ నాయకులు శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్



కుమార్ ను మర్యాదపూర్వకంగా ఉందని మండల పార్టీ అధ్యక్షులు మన్య శంకర్ యాదవ్ సూచించారు శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ చాంబర్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు మోమిన్ పెట్ మండలంలో ఉన్న సమస్యలను వారికి దృష్టికి తీసుకు ళ్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి యూత్ ప్రెసిడెంట్ సుభాష్ సురేందర్ బోగ్దాద్ కృష్ణ బందయ్యా ఆలంపల్లి ఆనందం రవి వెంకట్ రెడ్డి డప్పు ఆనందం సీజ్జా తదితర నాయకులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏ. సి బి అధికారులకు పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి

కల్హే ర్. డిసెంబర్ 6 ప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హే ర్ లో నో డ్యూ సర్టిఫికెట్ జారీ కోసం రూ. 15 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న కల్హేర్ మండల్ మహదేవపల్లి కార్యదర్శి సి. ఉమేష్ ను రెడ్ హ్యాండ్ గా శుక్రవారం పట్టుకున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ రేంజ్ అధికారి అనంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామంలో చేపల దుకాణం ఏర్పాటుకు బ్యాంకు నుండి రుణం



పొందడానికి ఫిర్యాదు దారుడు నో డ్యూ సర్టిఫికెట్ మంజూరు కోసం మహాదేవపల్లి కార్యదర్శి ఉమేష్ ని సంప్రదించగా రూ. 15 వేలు లంచం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో లంచం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందన్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహాదేవపల్లి కార్యదర్శి సి.ఉమేష్ ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా లంచం అడిగినచో తెలంగాణ హైదరాబాద్ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని పేరు గొప్యంగా ఉంచుతామన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక

చొప్పదండి ,డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి): జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు తమ పాఠశాల



విద్యార్థి కూన సాత్విక్ ఎంపికైనట్లు వీణాధరి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. డిసెంబర్ 3 నుండి 9 వ తేది వరకు అవినీతి నిర్మూలన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం అవినీతి నిర్మూలన- పౌరుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాత్విక్ ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు.

## దేశానికి అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారు..

### ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

భారత దేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అద్భుతమైన సేవలు అందించారని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం, మహిళలకు ఓటు హక్కు, ఎస్సి, ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, శ్రీ ఈర్ల సురేందర్ ఎక్స్ ఎంపిటిసి పెరిక రాజేశం అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్ ఎస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## బంద్ విజయవంతం చేయండి

చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజాజ్యోతి):

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకై శనివారం నిర్వహించే ఆటోల బంద్ ను విజయవంతం చేయాలని భారత్ మినీ డోర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పాలూరి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు యామ తిరుపతిలు పిలుపునిచ్చారు. చొప్పదండిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఆటోల బంద్ కు ప్రయాణికులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు గంగరాజు, కోశాధికారి లంక రవి, ప్రధాన కార్యదర్శి పోగుల రమేష్, తదితరులు ఉన్నారు.

## పిల్లలకు పోషకహారాన్ని అందించాలి

చొప్పదండి, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని, అశ్రద్ధ చేస్తే అనేమియా వ్యాధి బారిన పడతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. రామడుగు



మండలం కొక్కెర కుంట అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకెపి సిసి రాజేష్, ఏఎన్ఎం కృపారాణి, అంగన్వాడి టీచర్లు కనక లక్ష్మి, వసంత లక్ష్మి ,అంజలి , తల్లులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశ సాధనకు పోరాటం చేయాలి

### ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయడమే కాదు అంబేద్కర్ ఆలోచనలు, ఆశయ సాధన కోసం కూడా పోరాటం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అన్నారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్



జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనువాదాన్ని తగలబెట్టారని అందుకు ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని రచించారని అటువంటి రాజ్యాంగానికి, ఈరోజు భారతదేశంలో ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యతిరేకించిన మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని అన్నారు. దానివల్ల భారతదేశంలోని దళితులు గిరిజనులు ఆదివాసుల హక్కులు హరించకపోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలోని దళితులు గిరిజనుల ఐక్యత కోసం దళిత గిరిజన జర్నలిస్టులు కృషి చేయాలని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కూడా పోరాటం చేయాలని అందుకోసం దళిత గిరిజన జర్నలిస్టులు వార్తలు రాయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్ జిల్లా సహాయ కార్యదర్శి కన్నూరి అంజి పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణను అడ్డుకుంటే మరో ఉద్యమం తథ్యం

### 30ఏళ్ల కష్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న నేతలు.. జై మాదిగ నినాదాలతో దద్దరిల్లిన బస్టాండ్

కొడిమ్యాల,డిసెంబర్ 06,(ప్రజాజ్యోతి):

ఎస్సి వర్గీకరణను అడ్డుకుంటే మరో ఉద్యమం తథ్యమని మాదిగ జెఏసి ప్రధాన కార్యదర్శి సురుగు శ్రీనివాస్ అన్నాడు.డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురుగు శ్రీనివాస్ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సి వర్గీకరణను అమలు చేస్తామని హామీ ఇచ్చి కమిటీలు,కమీషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని,30 ఏళ్ల కష్టాన్ని మందకృష్ణ మాదిగ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఒక కొలిక్కి తీసుకొచ్చిన ఉద్యమాన్ని కొంత మంది నేతలు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వర్గీకరణకు వ్యతిరేకంగా నాలుగు రాష్ట్రాల నుండి జనాన్ని పిలిపించుకుని హైదరాబాద్ లో భయాందోళనకరమైన వాతావరణాన్ని సృష్టించి మాల, మాదిగలను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,వివేక్ కుటుంబం తప్ప ఏ ఒక్క మాల సోదరునికి రాజకీయాల్లో చోటు ఇవ్వలేదని మండిపడ్డారు.పార్టీలకతీతంగా వ్యక్తులను చూసి గెలిపించుకున్నామని,కులం చూస్తే ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవకపోతుండే అని మండిపడ్డారు.మరోసారి ఎస్సి వర్గీకరణకు కు వ్యతిరేకంగా మాట్లాడితే మాధిగలంతా మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ జెఏసి గౌరవ అధ్యక్షులు సురుగు శ్రీను(జగన్),అధ్యక్షుడు పర్లపెల్లి ప్రసాద్,ఉపాధ్యక్షులు దుమాల నర్సయ్య,దొమకొండ నర్సయ్య,ప్రధాన కార్యదర్శి నెరేళ్ల మహేష్,ప్రభుదాస్,రవి, కొత్తూరి స్వామి,రొడ్డ శరత్,చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,మల్యాల మార్కెట్ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ,ప్యాక్స్ ఛైర్మెన్ రాజనర్సింగరావు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు.

సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడమే కాకుండా అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు. నేడు చట్టాలు అమలు అవుతున్నాయి అంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమలవుతున్నాయని స్పష్టం చేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకోవాలని, అన్ని వర్గాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. భారత అత్యున్నత స్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కు కట్టుబడి ఉన్నానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాతరి శ్యామ్ సుందర్ అంబేద్కర్ సంఘం నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హాకీం, ఎనగందుల నాంపల్లి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కరం

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)

కార్మికుల ఆరోగ్యమే శ్రేయస్కారంగా మున్సిపల్ పనిచేస్తుందని చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించి ఆరోగ్యపరీక్షలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో వివిధ వ్యర్థ పదార్థాలను తొలగించే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే విధి నిర్వహణలో చురుకుగా పాల్గొంటారని తద్వారా కాలనీలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాన్ని




కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగానే మున్సిపల్ కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సింధుజ, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎంలు శారద, రమ, సరస్వతి, ఆశ వర్కర్లు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రామడుగులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):

రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగానిర్వహించారు. మండలం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మాజీ (ఎంపీపీ) మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల



తిరుపతిసినియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అజయ్ రెడ్డి,తడగొండ హనుమంతు,బాల గౌడ్ కర్ణ శీను,చంద్రయ్య, రవి ,కిషన్ చందర్,దీపక్ ,భరత్ ,సామి ,శివ మధు ,పోచయ్య ,మల్లేశం ,కుమార్ అంజయ్య ,సత్యం, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్,కాంతయ్య,లక్ష్మణ్, శంకరయ్య, లక్ష్మణ్ ,రాజు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన సోదరుడు రవీందర్ రెడ్డి ప్రచారం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి)

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ



యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోదరుడు వూట్కూరి రవీందర్ రెడ్డి అందజేశారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు స్టడీ సెంటర్, గ్రంథాలయాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపాలని కోరారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతు.. వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు.చదువుకున్న ప్రతి-ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన లక్ష్యం తో ఆయన ముందుకు



వెళ్తున్నారని.ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకుఉచిత మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.. నిరుద్యోగ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా శ్రీ శత చండి యాగం ప్రారంభం

జ

చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలను స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం వలన నేడు చాలామంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి యొక్క కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమైన అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు .ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉ ంటుందని దానికి కావలసినటువంటిది ధ్యానం,పూజా కైంకరియాలను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు శక్తి కొలదిగా పూజను నిర్వహించి అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కావాలని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం చండీమాత యొక్క పూజ కార్యక్రమాలను చాలా అధిక సంఖ్యలో నిర్వహించడం శ్రేయస్కరమైనదని, సమాజానికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయని చెప్పారు. జగన్మాతగా పేరొందిన చండీమాతను ఆరాధించడం పూర్వజన్మ సుకృతం అని అభివర్ణిస్తూ ప్రతి ఒక్కరూ చండీమాత పూజా కార్యక్రమాలను చాలా విశేషంగా నిర్వహించి అమ్మవారి యొక్క ఆశీస్సులతో విజయం సాధించాలని చెప్పారు. రెట్టింపైన భక్తి పారవశ్యముతో ఈ సంవత్సరం కూడా ఈ క్రతువును ఈరోజు చాలా వైభవోపేతంగా వేద గోష మధ్య అట్టహాసంగా గురు వందనంతో ప్రారంభించి, కలశ స్థాపన చేసి గోమాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించి చండీ పారాయణం చేసి ఆ చండీమాత యొక్క కరుణాకటాక్షములు అందరికి సిద్ధించే విధంగా వేడుకలు చాలా గొప్పగా శోభయమానంగా ప్రారంభించడం జరిగింది అని చెప్పారు.ఈ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యాణార్థమై సర్వజన శ్రేయస్సై ముహూర్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. రేపు శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయంకాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు సాధించాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క పూజా కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించారు వేడుకలలో భాగంగా భక్తులు ఆలపించినటువంటి చండీమాత గేయాలు చాలా ఆలోచింపచేసాయి.





## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు దుస్తుల పంపిణీ

చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):

రామడుగు మండలం అన్నారం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అరకాల శ్రీదేవి, గజ్జల భారతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :

బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దమనీ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన బాస్కర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సెంటనరీకాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి



ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్నిచాటి చెప్పారని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేధరబోయిన కుమార్ యాదవ్, దామర శ్రీనివాస్,అసం తిరుపతి, బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, దర్శుల రాజా సంపత్, మేడగోని రాజన్న, చెలకల జోవహర్, తుమ్మల అశోక్, విఐపి సదానందం, రొడ్డ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

### అంబేద్కర్ కు మనమిచ్చే నివాళి అదే - కారం పుల్లయ్య

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 6(ప్రజాజ్యోతి ) :
భారత రాజ్యాంగం పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 168వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన ప్రజాస్వామ్యంపై దాడి పెరిగిందని అన్నారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన రాజ్యాంగపరమైన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అండతో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మతోన్మాదులు, మనువాదులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరలిజాన్ని ధ్వంసం చేస్తుందని విమర్శించారు. ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం రాజ్యాంగం పటిష్టంగా అమలు చేయాలని అందుకు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరు పై ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై. వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు కోదాడ శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎంవీఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతికి రోటరీ ఆర్థిక సహాయం

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి ) : నిరుపేద కుటుంబంకు చెందిన ముస్లిం



యువతీ వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థిక సహకారం చేసింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన్, జమాలుద్దీన్ ముస్లీమ్ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహానికి సంబంధించి రోటరీ క్లబ్ భద్రాచలం రొటేరియన్స్ రూ. 18,000 ఆర్థిక సహకారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో యువతి తల్లి ఫర్జానాకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, కార్యదర్శి నూకల విద్యాసాగర్, రోటి క్లబ్ మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ తోటమళ్ళ బాలయోగి, సభ్యులు బందు. నరసింహ రావు, వెంకటస్వామి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే : పాయం రవి వర్మ

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 6(ప్రజాజ్యోతి ) : ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం రాజ్యాంగం పటిష్టంగా అమలు చేయాలని అందుకు రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పాయం రవివర్మ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి



సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివాసి సంఘాల ఐక్యవేదిక(జేఏసీ ) ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయం రవివర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్ లో పొందుపరిచిన ప్రత్యేక నిబంధనలను అమలు పరచడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు. ప్రాథమిక హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇవి అమలు జరిగినప్పుడే బిఆర్ అంబేద్కర్ కి అసలైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ అధ్యక్షులు కుంజ శ్రీను, నాయక పోడు సేవా సంఘం డివిజన్ నాయకులు జగ్గా పుల్లయ్య, భద్రాచలం ఆదివాసి సమితి సీనియర్ నాయకులు చిచ్చడి సత్యనారాయణమూర్తి, నాయకులు, ఆదివాసిలు పాల్గొన్నారు.

## తెల్లం సీతమ్మ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

భద్రాచలం టౌన్/ డిసెంబర్ 6(ప్రజాజ్యోతి ) :
భద్రాచల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై న తెల్లం సీతమ్మ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కాంగ్రెస్ నాయకులు ఎండి జిందా , ఎండీ నవాబ్ ఘనంగా శాలువతో సత్కరించి, ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు , మామిడి పుల్లారావు, భీమవరపు వెంకట్ రెడ్డి , తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ - కొత్వాల

పాల్వంచ/డిసెంబర్06(ప్రజా జ్యోతి):
పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం



శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అనీ, రాజ నీతిజ్ఞుడు, న్యాయకోవిదుడు, ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్,మెలిగ మహేష్,బండి నాగరాజు,అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ ప్రకాష్ రావు,కొత్తపల్లి సోమయ్య, రామస్వామి, కొత్తపల్లి శ్రీను, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి కామ్రేడ్ మోరంపూడి బాబురావు వర్ధంతి..

దమ్మపేట/డిసెంబర్ 6(ప్రజాజ్యోతి) :
సిపిఎం పార్టీ నాయకులు, అమరజీవి కామ్రేడ్ మోరంపూడి బాబు రావు 24వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ అధ్యక్షతన బాబురావు



స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ పార్టీ అనేక విషయాలలో అదాని, అంబానీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, దేశ ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలను, నిరంకుశ ధోరణిని అనుసరిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తుందని , ప్రమాదకరమైన విధానాలు అవలంబిస్తున్న బిజెపి తీరును సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వెల్లడించారు. నూటికి 80 శాతం గా ఉన్న శ్రమజీవులను, పేద రైతులను అనేక కష్ట,నష్టాలకు గురిచేస్తూ, వారి సంపదన దోపిడీ చేసి కార్పొరేట్లకు లాభాలు పెడుతుందని కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తూ, అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు జరుపుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలన్నీ ఏవి సరిగా అమలు కాలేదన్నారు.

రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సగం మంది కూడా కాలేదని,తెల్ల రేషన్ కార్డ్ ఉన్న మహిళలకు నెలకు 2500 పథకం , ఆసరా పింఛన్ 4000 పెంపు ప్రకటించిన ఇవి ఏవీ అమలు కాకపోగా, గృహజ్యోతి ఉచిత గ్యాస్ పథకం 50 శాతం మందికి మాత్రమే అమలు అవుతుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 వంటి పథకాలను అటకెక్కించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయోత్సవ సభలు చేయడం మోసపూరిత చర్యగా సిపిఎం నాయకులు అభివర్ణించారు. ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని వక్తలు ఈ క్రమంలో సిపిఎం నాయకులు డిమాండ్ చూశారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. లేకపోతే ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబురావు మిత్రబృందం మిత్రులు పర్వతనేని ప్రభాకర్ , గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు దొడ్డ చిన్న సత్యనారాయణ, దొడ్డ భాస్కరరావు ,మోరంపూడి వెంకటేశ్వరరావు ,కర్లపూడి సుబ్బారావు బాబు రావు కుమారుడు మోరంపూడి నిర్మల్ కుమార్ ,బాబురావు సోదరుడు మోరంపొడి గోపాలరావు ,సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు, మొద్దుల గూడెం పార్టీ శాఖ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య, సభ్యులు గుండు రామమూర్తి, ఎస్కే నబీ, ఈలప్రోలు బిక్షం, కూసం పూడి రవి కుమార్,బాబురావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి, ఘన నివాళులు

రఘునాధపాలెం ప్రజా జ్యోతి
రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ 68వ



వర్ధంతి సందర్భంగా శుక్రవారం రఘునాధపాలెం మండలం కోటపాడు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు నాగుల్ మీరా మాట్లాడుతూ. ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే, అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వాతంత్ర సమరయోధుడుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్థిక 3 షెడ్యూల్ ప్రకారమే ఏర్పడిందని, జీవిత చరమాంకంలో 1956 డిసెంబర్ 6 తేదీన తుది శ్వాస విడిచినారనీ, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ గారు మహనీయునిగా ప్రపంచ దేశాలు అబ్బురుపడేలా కీర్తిస్తున్నాయన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలోటీ పీరయ్య, లక్ష్మీనారాయణ, తడికమల్ల బాబు, వెంకయ్య, ఉపేందర్, నరేష్, నవీన్, ఉప్పలి, యశోద, జ్యోతి, నాగమణి, భాగ్యమ్మ, రావులమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొని నివాళులు అర్పించినారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి డిసెంబర్6 ప్రజా జ్యోతి.
ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘసంస్కర్త అయిన భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 63వ వర్ధంతి వేడుకలను పట్టణంలో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ఆయన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ ఇన్ గెట్ ఆపోజిట్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయిన మహనీయుడని,ఆయన చేసిన సేవలు భారతదేశ చరిత్రలోనే చేరస్మరణీయంగా నిలిచిపోయాయని,కుల నిర్మూలన,దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారత రాజ్యాంగ వ్యవస్థాపన వంటి కార్యక్రమాలు చేసి ప్రపంచ దేశాల్లోనే ఆదర్శప్రాయుడుగా నిలిచారు అన్నారు. ఆయన స్ఫూర్తితోనే నేటి సమాజంలో ఎందరికో రాజకీయ లబ్ది,ఉద్యోగాలు, ప్రత్యేక హక్కులు వంటివి పొందుతున్నామంటే ఆయన కృషివలనే అని తెలియజేశారు. ఆయన సేవలు మరువలేనివి అని, అప్పటి రోజులలోనే పి హెచ్ డి చేసి డాక్టర్ సంపాదించిన మహోన్నతుడు అన్నారు. నేటి సమాజం ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఆయన వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ



అధ్యక్షులు శివ వేణు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,ఉడతనేని అప్పారావు,కమల్ పాషా, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,రఫీ, గంగ్ర విజయసారథి రెడ్డి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,యూనిస్, బి.వి.రామారావు అడ్వకేట్ సుదర్శన్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బ్రాండ్ డీల్స్ కిడ్స్ వేర్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే...మట్టా.

సత్తుపల్లి డిసెంబర్6 ప్రజా జ్యోతి.
పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో నూతనంగా నిర్మించిన, బ్రాండ్ డీల్స్ కిడ్ వేర్, సయ్యద్ ఆదిల్ షాపును సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా నిలబడేందుకు,వ్యాపారం ఉపయోగపడుతుందని, ఉద్యోగం పైనే ఆధారపడకుండా, ఇలాంటి వ్యాపారాలు చేసుకుని జీవితంలో స్థిరపడాలి అని కోరారు. నాణ్యమైన దుస్తులను అందించి,ప్రజల నుంచి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,రఫీ, యునిస్, కమల్ పాషా,భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, గంగ్ర విజయ సారథి రెడ్డి, మానుకోట ప్రసాద్,మట్టా యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ లుద్దర్ విల్సన్

రఘునాధపాలెం ప్రజా జ్యోతి
రఘునాధపాలెం మండల కేంద్రంలోని బాలికల హాస్టల్ ని తహసీల్దార్ లూధర్ విల్సన్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్ లను, భోజన మెనూ నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మాట్లాడుతూ.. హాస్టల్లో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం పరిశుభ్రతను పాటించడం వంటి విషయాలను విద్యార్థులతో చర్చించి వారి అభిప్రాయాలలో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్య సిబ్బంది సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. బాలికల భద్రత కోసం ప్రతిరోజు హాస్టల్లో ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. వారి వెంట హాస్టల్ వార్డెన్ పద్మ సిబ్బంది తదితరులు ఉన్నారు.గిర్దావర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.



## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

### జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్

భద్రాచలం/డిసెంబర్ 6,(ప్రజాజ్యోతి ):
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం కోర్ట్ ప్రాంగణంలో భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వారందించిన



సేవలను, అనితర సాధ్యమైనవని స్మరించుకున్నారు. అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాత , న్యాయ కోవిధుడు, గొప్ప మానవతావాదిగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేట పోస్ట్ ఆఫీసులో స్టాంపుల కొరత..

### సిబ్బంది బాధ్యతారాహిత్యం తో ఇబ్బంది పడుతున్న ప్రజలు...

దమ్మపేట/డిసెంబర్ 6(ప్రజాజ్యోతి):
దమ్మపేట మండల కేంద్రంలో గల పోస్టాఫీసు లో కలుగుతున్న అసౌకర్యాల పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్నేహితులకు, చుట్టాలకు ఉత్తరాలు పోస్ట్ చేయడానికి పోస్ట్ ఆఫీసుకు వెళుతున్న ప్రజలకు స్టాంపులు లేవని, బయట కొనుక్కోవాలని సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పై అధికారులు స్పందించి సదరు సిబ్బంది పై చర్యలు తీసుకోని పోస్ట్ ఆఫీసు కార్యాలయాన్ని ప్రజా అవసరాలకు అనుగుణంగా మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్ఎండిసిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

పాల్వంచ(రూరల్)/డిసెంబర్06,(ప్రజా జ్యోతి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణం, నవభారత్ లోని (ఎన్ఎండిసి)ప్లాంట్ లో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్లాంట్ ఇంఛార్జి శ్రీధర్, (ఐఎన్టీయుసి) యూనియన్ ప్రధాన కార్యదర్శి బాణోత్ బాలు నాయక్ ఎన్ఎండీసీ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఆఫీసర్ రాజు, (ఐఎన్టియుసి) యూనియన్ ఉపాధ్యక్షుడు భద్రం, కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

సమ సమాజ స్థాపకుడు, నిస్వార్థపరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు,



రాజనీతజ్ఞుడు అంటరానితనం పై, అలుపెరగని పోరు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెట్టి మల్లేష్, దేవరాజ్, షారుక్ పాషా, నరసింహారావు, రమేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు లాకావత్ శ్రీను మృతి

### స్వగ్రామంలో విషాదం ...పలువురు నివాళులు..


జూలూరుపాడు/ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ) :
సిపిఎం యువ నాయకులు శ్రీను గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు లాకావత్ శ్రీను ఇంటికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సౌమ్యుడు అందరితో కలిసిమెలిసి తిరిగే లాకావత్ శ్రీను అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు. అలాంటి మంచి మనిషి మరణ వార్త చలించి వేసిందన్నారు. అందరినీ పలకరించి మంచి చెడులు గురించి పలకరించేవాడని అందరితో కలిసి పోయేవాడని పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి



అని కోనియాడారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిపిఎం మండల నాయకులు యాసా నరేష్ , గార్లపాట వెంకటి గూగులోత్ ఇస్రా, సిపిఐ నాయకులు గుండెపిన్నీవెంకటేశ్వర్లు, చాంద్ పాషా, వంశీ , స్నేహితులు బండ్ల మధుసూదన్ రావు, మూడు చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

## భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కి నివాళి అర్పించిన గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాలకు విద్య వైద్యం వంటి వాటి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు అనంతరం వైస్ ప్రిన్సిపాల్స్ నరసింహారావు, మాలోత్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ నివాళిని అర్పించారు.

# పిల్లల సంరక్షణ మన అందరి భాధ్యత

## జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉంచాలి

## జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్ / డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాల్లో జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సంరక్షణ పై మారుమూల ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు, షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్ర మైన కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారం లోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని, ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో




జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు, వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి, విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది, హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా లతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి): చొప్పదండి అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండల,అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, తాసిల్దార్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్, ఎంపీడీవో వేణుగోపాల్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్స్ కొట్టె అశోక్, చేపూరి హేమ-



సత్యనారాయణ, పెరుమండ్ల మానస- గంగయ్య, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, కార్యదర్శి అరవింద్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య-వినయ్, మాజీ ఎంపీటీసీలు తోడేటి రత్నం, వడ్లూరి లచ్చయ్య, బత్తుల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, నిజనపురం చందు, మాజీ సర్పంచులు తోడేటి డేవిడ్, మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, గాదం రాజా మల్లయ్య, కల్లెపెల్లి కనకయ్య , కడారి రాజలింగం, దినకర్, నర్సింగరావు, కడారి శంకర్, ప్రభాకర్, చంద్రయ్య,వడ్లూరి నరేష్,స్వరూప,రజాక్,జహంగీర్, అజయ్,నవీన్,క్రాంతి, శ్రీకాంత్, భీమరాజు, హరీష్, నరేష్,అనిల్, హరీష్, అభిషేక్, రాజశేఖర్, బాబు, సాయి, శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్/ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి) : సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడి, పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా లోని ప్రతి మండలం లోని ప్రతి గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నవి పాడి పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందదా అనే ప్రణాళికలు



తయారు చేయాలని ఆదేశించారు. అజోల్ల పెంపకం, పశుగ్రాసం పెంపకం పై దృష్టి సారించి వృద్ధి చేయడానికి కృషి చేయాలన్నారు. డిసిసిబి, నాబార్డ్ వారి సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మత్స్య శాఖ అధికారులు ఆసక్తిగల మహిళలకు చేపల పెంపకం పై శిక్షణ ఇవ్వడం, నాబార్డ్ ద్వారా చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు రుణ సహాయం అందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో మొక్కజొన్న ఆకుల ద్వారా దానా తయారీ పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు చేపల పెంపకం దానా తయారీ పరిశ్రమలపై అవగాహన కల్పించాలని అన్నారు. డిసిసిబి, నాబార్డ్ తమ పరిధిలో నూతన ఆలోచనలను పెంపొందించడంతోపాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుల క్రింద పత్తి విత్తనాల నుండి ఆయిల్ సేకరణ పరిశ్రమ, చేపల దాని తయారీ పరిశ్రమ, పాడి పరిశ్రమ, కమ్యూనిటీ పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ అధికారులు జిల్లాలో 150 చేపల పెంపకం యూనిట్ లో స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ (నాబార్డ్ ) సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే బిఆర్ఎస్ లక్ష్యం : మానే రామకృష్ణ

భద్రాచలం/డిసెంబర్ 6(ప్రజాజ్యోతి ): అంబేద్కర్ ఆశయ సాధన బిఆర్ఎస్ లక్ష్యమని నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం



అయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి 156 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. భారత రాజ్యాంగంలో నిర్మించినటువంటి అంశాలన్నీ తూచా తప్పకుంటా కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర 10 సంవత్సరాల పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు, అట్టడుగు స్థాయి ఉన్నటువంటి దళితులకు , గిరిజనులకు, ముస్లిం మైనారిటీలకు వెనుకబడిన తరగతుల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఫలాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈనాటి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్లి బొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట్టా ముంచారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఏ విధంగా ఉందో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని . అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహారావు, అంబటి కర్ర కృష్ణ, గుంజా ఏడుకొండలు , అయినాల రామకృష్ణ, రవివర్మ, కొలిపాక శివ, గోళ్ళ గణేష్, రాహుల్, సోంపాక మధు తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్ మండలంలో పిఓ ఖుష్బూ గుప్తా, సుడిగాలి పర్యటన

### టి డబ్ల్యూ పిఎస్ గంగాపూర్ ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిన పిఓ

నార్నూర్ డిసెంబర్ 06(ప్రజా జ్యోతి )






సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిని ఖుష్బూ గుప్తా, ఐఎఎస్ శుక్రవారం నార్నూర్ మండలంలోని టీ డబ్ల్యూ పిఎస్ మరియు అంగన్వాడి కేంద్రం దేవరిగూడ టిడిపి ఎస్ గంగాపూర్ మరియు టి డబ్ల్యూ పిఎస్ నాగలకొండ సందర్శించారు ఈ సందర్శనలో భాగంగా ఈ క్రింది వాటిని గమనించి తగు చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. 1.టి డబ్ల్యూ పి ఎస్ దేవరగూడ పాఠశాల తెరవకపోవడం గమనించారు. 2. టి డబ్ల్యూ పిఎస్ గంగాపూర్ యందు మెనూ ప్రకారం భోజనం ఇవ్వనందుకు మిడ్ డే మీల్స్ ఏజెన్సీని రద్దు చేశారు. 3. టి డబ్ల్యూ పిఎస్ గంగాపూర్ లో యశ్వంత్ %ూ+ు% విధులకు హాజరుకాకుండా తన స్థానంలో వేరొక ఉపాధ్యాయుడిని స్వయంగా నియమించినందుకు గాను యశ్వంత్ %ూ+ు% ని సస్పెండ్ చేశారు. 4. ఎస్సీ ఆర్ పి . తాడిహత్నూర్ కి షోకస్ నోటీస్ అందజేశారు. 5. అంగన్వాడి సెంటర్ దేవరగూడ టీచర్ విధులలో ఆలసత్వం ప్రదర్శించినందుకు మరియు మెనూ ప్రకారం భోజనం ఇవ్వలేనందుకు తనపై చర్యలు తీసుకోవాలని డిడబ్ల్యూఓ ఆదిలాబాద్ ని ఆదేశించారు. అనంతరం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ బాలికల పాఠశాలను సందర్శించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని గత వారం నుండి ఇప్పటి తేదీల వరకు మెనూ ను పరిశీలించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రజాజ్యోతి: పెనుబల్లి మండలం వివిఎం బంజర గ్రామంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు



చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీనిని ప్రజాస్వామ్య దేశంలో అందరు వ్యతిరేకించాలని అన్నారు. జెమిలి ఎన్నికలు భారతదేశం మొత్తంగా అమలు చేయాలని గట్టి ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారు. జమిలి ఎన్నికలు వస్తే ప్రజాస్వామ్యం కూని అవుతుందని అన్నారు. పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొలిగా పోగు వెంకటేశ్వరరావు, మాల మహానాడు జాతీయ నాయకులు మేక తోటి కాంతయ్య మాట్లాడుతూ మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి కులాల మధ్యన చిచ్చు పెడుతుందని అన్నారు. రాబోయే కాలంలో బిజెపి మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతురాజు కిషోర్, ప్రజాసంఘాల నాయకుడు తడికమళ్ళ చిరంజీవి, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు కోట ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రావి రాజా, మద్దెల పుల్లయ్య, ఏసోబు, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు జిజ్జారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

మిగతా 2లో..

రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా



కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్


మిగతా 2లో..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు

మిగతా 2లో..

అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహెూన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహెూన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు



తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తరతరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠించిన అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా నిర్బంధిస్తారా..? అని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇది దళితుల మీద కక్ష్యా..? మహనీయులు అంబేద్కర్ మీద వివక్షా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ సర్కార్ గృహ నిర్బంధం చేసిన సంగతి తెలిసిందే. ఈ హౌజ్ అరెస్టులపై కేటీఆర్ఎస్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతాడు. ఆ రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ గౌరవంగా తెలంగాణ నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన సగౌరవంగా ప్రతిష్టించారు. అదే రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన సీఎం రేవంత్ కనీసం మహనీయుడు అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు కనీసం దండేసి, దండంపెట్టి స్మరించుకునే అవకాశం ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన సచివాలయంలో, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమీక్షలు చేస్తారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ నిర్మించిన ఫ్లై ఓవర్లను, యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తూ.. కేసీఆర్ ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా నిర్బంధిస్తారా..? అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇది దళితుల మీద కక్ష్యా..? మహనీయులు అంబేద్కర్ మీద వివక్షనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చివరకు జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ముధోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దుడ్డు ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక

ముధోల్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి): ముధోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దొడ్డు ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కాంగ్రెస్ ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి తెలిపారు.



వీరికి కాంగ్రెస్ ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో దుడ్డు ప్రసాద్ కి పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఎన్నికైన దుడ్డు ప్రసాద్ ముధోల్ ఇంచార్జి నారాయణ పటేల్ కు ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డికి సన్మానించారు. ఈ సందర్భంగా ముధోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దొడ్డు ప్రసాద్ మాట్లాడుతూ. బాధ్యతలు సక్రమంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీకి యువత చేర్పించి వాటిని బలోపేతం చేస్తానని, కాంగ్రెస్ పార్టీకి నావంతు శాయశక్తులా కృషి చేసి పార్టీకి బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నాయకులు చించాల గ్రామ సీనియర్ నాయకుడు హౌజేకార్ ప్రకాష్, ముధోల్ మండల సీనియర్ నాయకులు సోన్ కాంబ్లీ శ్రావణ్, పక్రే గంగాధర్, పక్రె దమ్మపల్, తదితరులు, పాల్గొన్నారు.

## సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

మిగతా 2లో..



మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరపున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచే సిఎం కప్ - 2024 ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి): తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సి.ఎం. కప్ - 2024 రాష్ట్రములో నిర్వహిస్తున్నామని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేవారు వెబ్ పోర్టల్ నందు తప్పక తమ పేర్లు, ఇతర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సి.ఎం. కప్ - 2024 లో భాగంగా నిజామాబాద్ జిల్లా గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 7 నుంచి 8వ తేదీలో రెండు రోజుల పాటు జరుపుతారు. గ్రామ పంచాయతీస్థాయి క్రీడలు, 1. అథ్లెటిక్స్, 2. ఫుట్బాల్, 3. కబడ్డీ, 4. కోకో, 5. వాలీబాల్, 6. యోగా విభాగాల కింద నిర్వహిస్తారు. విజేతలను మండల స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. మండల స్థాయి, నిజామాబాద్ మున్సిపాలిటీ స్థాయిలో డిసెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు (03 రోజులు) నిర్వహిస్తారు. జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు ఏడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు వారికి ఆసక్తి ఉన్న క్రీడలో పాల్గొనేందుకు అనే వెబ్ పోర్టల్ నందు క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా వెబ్ పోర్టల్లో అప్లోడ్ చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న తెలిపారు. ఇతర వివరాలకు 97011 77144, 98667 70889, 78159 57048 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాగలరు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967